సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...





☞APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 31

శుక్రవారం | 22 నవంబర్ 2024 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం సప్తమి రా.9.04, ఆశ్లేష రా.8.44 వర్జ్యం ఉ.9.02 నుంచి 10.42 వరకు
రాహుకాలం మ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.23 నుంచి 9.08 వరకు తిరిగి మ.12.07 నుంచి 12.52 వరకు

## అప్పుడే శంఖం పూరించిన ఆప్ అధినేత



6లో

- వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు
- 11 మంది అభ్యర్థులతో ఆప్ తొలి జాబితా ప్రకటన
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికే అవకాశం

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- భారీగా నష్టపోయిన అదానీ పోర్ట్స్
- మార్కెట్లపై అదానీ ఎఫెక్ట్
- 422 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 168 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

# ప్రధాని మోడీకి అత్యున్నత పురస్కారాలు

### అవార్డులతో సత్కరించిన గయానా, డొమినికా దేశాలు

- మోడీకి ద ఆర్డర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఆఫ్ గయానా ప్రదానం
- డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్‌తో సత్కారం
- మానవాళి శ్రేయస్సు కోసం కలసి నిరంతరం పనిచేయాలని ఆకాంక్ష
- తనకు అందిన పురస్కారాలు దేశ ప్రజలకు అంకితమన్న ప్రధాని



6లో

గయానాలో అత్యున్నత జాతీయ పురస్కారం ద ఆర్డర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందుకున్నారు. ఈ పురస్కారాన్ని స్టేట్ హౌస్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో గయానా అధ్యక్షుడు డాక్టర్ మొహమద్ ఇర్ఫాన్ అలీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. ఆయన చూపుతున్న రాజనీతిజ్ఞతకూ, అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను సమర్ధిస్తున్నందుకూ.. ప్రపంచానికి అపూర్వ సేవలను అందిస్తున్నందుకూ, భారత- గయానా సంబంధాలను బలోపేతం చేస్తున్నందుకూ గుర్తింపుగా ద ఆర్డర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రదానం చేశారు.

## అదానీపై అమెరికాలో కేసు నమోదు

- భారత్ లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునే యత్నం
- భారత ప్రభుత్వ అధికారులకు రూ. 2,029 కోట్లు లంచం ఇచ్చారని ఆరోపణలు



6లో

## మానవాళిని కాపాడే హిందూ ధర్మం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- కోటి దీపోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- ఘన స్వాగతం పలికిన ఎన్ టివి చైర్మన్ నరేంద్ర చౌదరి దంపతులు, సిఈఓ రాజశేఖర్



3లో

# మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారు
- బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు
- నదుల వెంట నాగరికత వర్థిల్లాలి
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపడతాం
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు.



3లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# ప్రజల ఆరోగ్యం విద్య ప్రభుత్వం బాధ్యత

- జిల్లాలోనే 90 శాతం మందికి వైద్యమందించడమే లక్ష్యం...
- విద్య, వైద్యానికి జిల్లాకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తాం.
- ఉత్తర తెలంగాణకే తలమానికం మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా

ఉన్నత వైద్యం కోసం హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లకుండా 90 శాతం మందికి జిల్లాలోనే కార్పొరేటు స్థాయి ఉచిత వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.



3లో

## డిసెంబర్ 9వ నుంచి అసెంబ్లీ



3లో

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై స్పష్టత వచ్చింది. ఈ సమావేశాలు ఎప్పుడు మొదలు కానున్నాయి? వీటిల్లో ఏయే అంశాలు హైలైట్ కానున్నాయో తేలాల్సి ఉంది. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై స్పష్టత వచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి క్లారిటీ వచ్చింది.

## నిజ్జర్ హత్యపై కెనడా కవ్వింపు చర్యలు

కెనడాకు చెందిన గ్లోబ్ అండ్ మెయిల్ వార్తాపత్రికలో ఈ కథనాన్ని ప్రచురించారు. ఇందులో పేరు చెప్పని కెనడా అధికారులను కోట్ చేస్తూ వార్త పబ్లిష్ చేశారు.



6లో

## కాగ్ అధిపతిగా తెలుగు అధికారి




6లో

### సంజయ్‌మూర్తి ప్రమాణస్వీకారం

ప్రతిష్ఠాత్మక భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొండ్రు సంజయ్‌మూర్తి చేపట్టారు. కాగ్ అధిపతిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు.


## అంతే ఇంతే!





అదానీ వ్యవహారం రెండ్రోజుల ముందే బయటకు వస్తే మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఓట్లు పడేవి

## ఉక్రెయిన్‌పై అణు రహిత క్షిపణి ప్రయోగం



6లో

- ఉక్రెయిన్-రష్యా మధ్య రాజుకున్న యుద్ధం
- దెబ్బతిన్న డ్నిప్రో నగరం

ఉక్రెయిన్-రష్యా మధ్య మరోసారి భీకరమైన యుద్ధం మొదలైంది. రెండేళ్ల నుంచి యుద్ధం నడుస్తుండగా.. ఈ మధ్య కొద్దిగా నెమ్మదించింది. అయితే తాజాగా మరోసారి రెండు దేశాలు కాలుదువ్వుకుంటున్నాయి. ఇటీవల రష్యాపై అమెరికా రహిత క్షిపణులను ఉక్రెయిన్ ప్రయోగించింది.

## సిక్కోలు విద్యార్థినులకు 'ఉమెన్ ఇన్ ఏవియేషన్' పురస్కారాలు



6లో

- ఢిల్లీలో అందజేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి ఉమ్లున్మాంగ్ ఉల్నామ్
- ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- బాలికల కలలకు రెక్కలిద్దామని పిలుపు

# కుల గణన దేశానికి రోల్ మోడల్

- అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.. భట్టి విక్రమార్క వార్నింగ్
- ఉద్యోగాలు కల్పించేలా చర్యలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



3లో

## అదానీని అరెస్ట్ చేయాల్సిందే



6లో

- అమెరికాలో కేసు ఎఫెక్ట్
- అదానీని ప్రధాని మోడీ కాపాడుతున్నాడని విమర్శ
- తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలని డిమాండ్
- శీతాకాల సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్న రాహుల్ గాంధీ



## విద్యార్థులపై ప్రయోగాలు వద్దు..ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

విద్యార్థులపై ప్రయోగాలు చేయకుండా, ప్రయోజకులుగా తీర్చిదిద్దేలా విద్యావ్యవస్థలో సంస్కరణలు ఉండాలని విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో గురువారం మంత్రి తన చాంబర్లో సమావేశమయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను కేంద్రంగా చేసుకుని విద్యావ్యవస్థలో సాంకేతికతను ఉపయోగించి సత్ఫలితాలు సాధించే ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసి, తదనుగుణంగా పాఠ్యప్రణాళిక, బోధన ఉండేలా ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాలు-నైపుణ్యాలు, విద్యాశాఖ ప్రగతి, అందిస్తున్న సౌకర్యాలు వంటివన్నీ ప్రత్యేక డాష్బోర్డు రూపొందించి పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఫలితాలను మెరుగుపరచడం ద్వారా అడ్మిషన్లను పెంచడం లక్ష్యం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీలలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా చేసేందుకు, ఒక యాప్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విద్యా విధానాలను రాష్ట్రంతో పంచుకోవాలని కోరుతూనే, ఏపీలో సత్ఫలితాలు ఇస్తున్న ఉత్తమ విధానాలు ప్రపంచబ్యాంకు ముందు ఉంచుతామని మంత్రి ప్రతిపాదించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరెక్టర్ విజయ రామరాజు, సమగ్రశిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐటి కంపెనీల్లో కూడా వాటాలు అడిగారు!


● అయిదేళ్లలో 5 లక్షల ఐటి ఉద్యోగాలు కల్పించడమే నా లక్ష్యం ● కేంద్ర డాటా పాలసీ ఖరారైతే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ● 3 నెలల్లో విశాఖపట్నంలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభం ● శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి: గత ప్రభుత్వంలో కొందరు ఐటి కంపెనీల్లో కూడా వాటాలు అడగడంతో వారు రాష్ట్రం విడిచి వెళ్లిపోయారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో ఐటి పరిశ్రమ అభివృద్ధిపై శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, ఈశ్వరరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... రాష్ట్ర విభజన తర్వాత ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్లారు. అందులో భాగంగా విశాఖలో ఐటి పరిశ్రమ అభివృద్ధికి కృషిచేశారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఐటిరంగంలో 20శాతం మంది తెలుగువారు ఉండటం హర్షణీయం. 2014-19 నడుమ రాష్ట్రానికి దాదావు 150 కంపెనీలు రావడంతో 50వేలమందికి ఉపాధి లభించింది. డాటా సెంటర్ ను రప్పించేందుకు అప్పట్లో అదానీతో ఒప్పందం చేసుకున్నాం. విశాఖలో ఐటి రంగం ప్రముఖులతో కాంక్లేవ్ పెట్టాం. ఐటి రంగంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో గత ప్రభుత్వం చర్యలతో బ్రేక్ పడింది. గతప్రభుత్వంలో ఒక మంత్రి కోడిగుడ్డు కథలతో రాష్ట్రాన్ని నవ్వుల పాల్జేశారు. ఇదివరకెన్నడూ లేనివిధంగా ఐటి కంపెనీల్లో వాటాలడిగారు. నాటి ప్రభుత్వ అనాలోచిత చర్యలతో నిక్సీ, ఎస్ టిబిఐ వెళ్లిపోయాయి. ఫలితంగా ఏపి యువత నష్టపోయింది. గత అయిదునెలల్లో ఐటి కంపెనీలు, ఐటా ప్రతినిధులతో మాట్లాడాను. తమ కృషి ఫలితంగా త్వరలో విశాఖకు టిసిఎస్ రాబోతోంది. మూడునెలల్లో టిసిఎస్ విశాఖలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. దీంతోపాటు విశాఖలో క్యాంపస్ ఏర్పాటుకు కూడా వారు ఒప్పుకున్నారు. ఇన్ఫోసిస్ సంస్థను కూడా క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరా. ఇందుకు అవసరమైన భూముల కోసం వెదుకుతున్నాం. ఆరునెలల్లో కొబ్బరికాయ కొడతాం. ముఖ్యంగా ఐటి పరిశ్రమలు రావడానికి అవసరమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఐటి రంగంలో రాబోయే 5ఏళ్లలో 5లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నాం అన్నారు లోకేష్. 2019-24 నడుమ డాటా సెంటర్లపై ఎటువంటి ఫోకస్ పెట్టలేదు. దాంతో ఆయా సంస్థలు ముంబయ్, తమిళనాడు, తెలంగాణాకు వెళ్లిపోయాయి. సరైన పాలసీతో ముందుకు వెళ్తుంటే విశాఖ డాటా సెంటర్ క్యాపిటల్ అయ్యేది. సోషల్ ఎకో సిస్టమ్ ఏర్పాటులో భాగంగా భారత్ లోనే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ త్వరలో విశాఖకు రాబోతోంది. దీంతోపాటు వేలాదిగా హోటల్స్ కూడా రావాల్సి ఉంది. ఇటీవలే టూరిజంను ఇండస్ట్రీగా గుర్తించే పాలసీ తెచ్చాం. నేఅన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ముందుకు వివిధ సంస్థలు తమ యూనిట్లు ఏర్పాటు చేసే క్రమంలో ఒకనెల లేట్ అయినా తమ అంచనాలు తారుమారు అవుతాయని టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారు. అటువంటి సమస్యలు తలెత్తకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఫోకస్ పెట్టాం. పరిశ్రమలకు సంబంధించిన అనుమతులకు సంబంధించి ప్రతివారం ఫాలో అప్ చేస్తున్నాం రాష్ట్రానికి రావడానికి ఆసక్తి కనబర్చే ఐటి సంస్థలతో పరిచయం ఉన్న ఎమ్మెల్యేలు, ఉన్నతస్థాయిలో ఉన్న తెలుగువారు తనకు తెలియజేస్తే వారితో చర్చలు జరపడానికి ఎక్కడికి వెళ్లడానికైనా నేను సిద్ధంగా ఉన్నా. అందరం కలసికట్టుగా మనందరం పనిచేసి రాబోయే అయిదేళ్లలో ఐటి రంగంలో 5లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని సాధిద్దాం అని వివరించారు.

# ఏపీలో ఎన్టీపీసీ భారీ పెట్టుబడులు

● రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పునరుత్పాదక రంగంలో ప్రాజెక్టులు ● రూ.1,87,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధం ● వచ్చే 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ. 20,620 కోట్ల ఆదాయం ● 1 లక్షా 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ● ఎన్ జి.ఈ.ఎల్ - నెడ్ క్యాప్ మధ్య కుదిరిన ఒప్పందం ● ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో సత్ఫలితాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ ప్రారంభమైంది. మహారత్నలో ఒక్కటైన ఎన్టీపీసీ సంస్థ తన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యాన ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు గురువారం ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీఏపీ) – ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జీఈఎల్) మధ్య ఒప్పందం జరిగింది.

**రాష్ట్రానికి భారీ లబ్ధి**

ఈ ఒప్పందం అమలులోకి రావడం ద్వారా రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు నెలకొల్పేందుకు రూ. 1,87,000 కోట్ల పెట్టుబడి ఎన్జీఈఎల్ పెట్టనుంది. దీని ద్వారా దాదావు రాష్ట్రంలో 1,06,250 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. అలాగే రానున్న 25 సంవత్సరాల కాలంలో దాదావు రూ.20,620 కోట్ల లబ్ధి రాష్ట్రానికి వివిధ రూపాల్లో చేకూరనుంది.

**పునరుత్పాదక విద్యుత్ రంగానిదే భవిష్యత్ : ముఖ్యమంత్రి**

ఈ ఒప్పందం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ జాయింట్ వెంచర్ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామి చేసే క్రమంలో కీలక అడుగు అన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్ రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. భవిష్యత్ అంతా పునరుత్పాదక విద్యుత్ రంగానిదేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఫస్ట్ ఫేజ్ ను 2027 ఏప్రిల్ మే నాటికి పూర్తి చెయ్యాలని సిఎం తెలిపారు.

కాలుష్య రహిత ఇంధన వనరుల ఉత్పత్తికి కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా వచ్చే ఐదేళ్లలో 78.50 గిగావాట్ల సౌరశక్తి, 35 గిగావాట్ల పవన శక్తి, 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజీ, 1.50 ఎంఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఈ లక్ష్యంతో రాష్ట్ర ఇంధన మౌలిక అవసరాలు తీరడమే కాకుండా, రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతుందన్నారు. పునరుత్పాదక ఇంధన రంగం విషయంలో ఎంతో నిబద్ధతతో, ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని, ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలువుతామని అన్నారు.

**ప్రాజెక్టుల రాకతో ప్రాంతాల అభివృద్ధి**

ఎన్జీఈఎల్ ఎన్ఆర్ఈడీసీఏపీ సంయుక్త భాగస్వామ్యంతో 25 గిగావాట్ల సామర్థ్యం వున్న సౌర, పవన, హైబ్రిడ్ సిస్టమ్‌ల ఇంధన ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలని ఎన్టీపీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మిథనాల్ వంటి ఉత్పన్నాలను తగిన పద్ధతుల ద్వారా 0.5 (మిలియన్ మెట్రిక్ టన్ పర్ యానం) ఉత్పత్తి చేయడంపై దృష్టి సారిస్తుంది. అదనంగా, రాష్ట్రంలోని అనువైన ప్రదేశాలలో 10 గిగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. ఈ జాయింట్ వెంచర్‌తో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు రావడమే కాకుండా, ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల రూపురేఖలు మారతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

ఈ ఒప్పందం కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎన్టీపీసి గ్రీన్ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ గురుదీప్ సింగ్, ఎన్జీఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. సారంగపాణి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు ఉన్నారు


# మత్స్యకార వృత్తిని భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యంగా కృషి

**రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మత్స్యకార వృత్తిని భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలోని మత్స్యకారులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో 1960 నుంచి నిర్విఘ్నంగా మత్స్యకార దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వాలు అనేక సబ్సిడీలు అందించి సహకరిస్తున్నాయని తెలిపారు. మనం ఆయా నిధుల్ని పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్లో 750 కోట్ల బడ్జెట్ పెట్టడం మత్స్యకారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని తెలిపారు. మెరైన్ ఫిషింగ్ ఇన్ లాండ్ ఫిషింగ్ కోసం ఏం చేసినా అది టిడిపి పాలనలో మాత్రమే సాధ్యం అయిందని తెలిపారు. గతంలో ఎర్రన్నాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే ఆయిల్ సబ్సిడీ ప్రారంభించామన్నారు. వలలు పడవలు ఐస్ బాక్సులు సహా అనేక పరికరాలను సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న అన్ని పథకాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేలా ప్రత్యేక కార్యక్రమాలను త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. ప్రతి మత్స్యకారుడిని కూడా ఆర్థికంగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన హామీ ఇచ్చారు.

# రూ. 18వేల కోట్లు కాదు... రూ. 20 వేల కోట్ల భారం మీ పాపమే

● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కౌంటర్ ఇచ్చారు. బడ్జెట్ సమావేశాలకు రాకుండా దుమ్మా కొట్టి ప్రెస్ మీట్లు పెడుతున్నారని విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని ప్రెస్ మీట్లు పెట్టి పచ్చి అబద్దాలను అందంగా వల్లి వేయడంలో జగన్ రెడ్డి ఆరితేరారని మంత్రి గొట్టి పాటి రవి కుమార్ విమర్శించారు. విద్యుత్ రంగం గురించి జగన్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే దెయ్యా లు వేదాలు వల్లించినట్లుగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజల రక్తం తాగిన జగన్ మోహన్ రెడ్డికి ట్రూప్ అప్ చార్జీల గురించి మాట్లాడే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. రూ. 18 వేల కోట్ల భారాన్ని చంద్రబాబు నాయుడు ప్రజల మీద మోపారని జగన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తు న్నారని చెప్పిన మంత్రి గొట్టిపాటి, ప్రజలపై భారం మోపాలని రూ. 20 వేల కోట్ల ట్రూప్ అప్ చార్జీల ప్రతిపాదనను ఏపీఈఆర్సీకి పంపిన ప్రజా ద్రోహి జగన్ మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ నాయకులు చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారి పీడిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తుంటే మద్దతు ఇవ్వాల్సింది పోయి.. ఐదేళ్ల కాలంలో ప్రెస్ మీట్లు అన్నీ ప్యాలెస్ లో పెట్టి కాలం వెళ్లదీసిన జగన్ రెడ్డికి ఏపీ ప్రజలు ప్యాలెస్ కే పరిమితం అయ్యేలా తీర్పు ఇచ్చారని చెప్పారు. ఇకనైనా ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా పోరాడాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

# తిరుమల పవిత్రను కాపాడేందుకు సమగ్ర ప్రణాళిక


● ప్రత్యేక అర్బన్ డెవలప్ మెంట్ ప్లానింగ్ వ్యవస్థ ఏర్పాటు ● విజన్ డాక్యుమెంట్ రూపకల్పన ● అలిపిరి వద్ద తాత్కాలిక భక్తుల వసతి ఏర్పాటు ● తిరుపతి దేవస్థానాల (టీటీడీ)

**కార్యనిర్వహణాధికారి శ్యామల రావు వెల్లడి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల దివ్య క్షేత్ర పవిత్రతను పరిరక్షించే కోణంలో ఆధ్యాత్మికతను ప్రతిబింబించే సమగ్ర ప్రణాళిక వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) కార్యనిర్వహణాధికారి శ్యామల రావు ప్రకటించారు. గురువారం సాయంత్రం స్థానిక టీటీడీ పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ వ్యవస్థ అయిదేళ్ల క్రితం నాటి తిరుమల అభివృద్ధి ప్రణాళిక ప్రతిపాదనకు ఆధునిక రూపంలో ఉంటుందని చెప్పారు. తిరుమల విషయంలో తొలి నుంచి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన తరువాత పర్యవేక్షించే విధానం కొరతగా ఉందని గుర్తించామన్నారు. అందుకే నిబంధనలకు విరుద్ధంగా తిరుమలలో కొన్ని నిర్మాణాలు జరిగేందుకు వీలు కలిగినట్టు స్పష్టమైందన్నారు.

మరోవైపు భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా నిర్మాణాత్మకమైన ప్రణాళిక లేకుండా పోయిందన్నారు. 2019లో తిరుపతి అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా చేసిన ప్రయత్నంలో లీ అసోసియేట్ అనే ప్రైవేట్ కన్సల్టెన్సీ ద్వారా తిరుమల కోసం ఒక మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కృషి జరిగిందన్నారు. అయితే ఆ ప్లాన్ గురించి సరైన సమాచారం లేకపోవడంతో ఆనాటి కన్సల్టెన్సీ వారితో సంప్రదించి కొన్ని వివరాలను సేకరించినట్టు తెలిపారు. అందులో చాలావరకు 2017నాటి పరిస్థితులు ప్రతిబింభించే విధంగానే అంశాలు ఉన్నాయన్నారు. కనుక ఆ ప్లాన్ కు ఇప్పటి పరిస్థితికి, వచ్చే 25ఏళ్ల అవసరాలకు తగినవిధంగా ఆధునీకరించి పునర్నిర్మించాలని ప్రస్తుత టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించిందని తెలిపారు.

ఆ నిర్ణయానికి అనుగుణంగా తిరుమల క్షేత్రాన్ని ఆధ్యాత్మికత కోణంలో భావి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేయనున్నట్టు తెలిపారు. ఇందుకోసం సంబంధిత రంగంలో నిపుణులైన ఒక సీనియర్ అధికారిని ఎంపిక చేశామని ఆయన ఆధ్వర్యంలో అర్బన్ డెవలప్ మెంట్ ప్లానింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. రాబోయే రెండునెలల్లో ఆ వ్యవస్థ ద్వారా ఒక విజన్ డాక్యుమెంట్ తయారు చేసుకుని బోర్డులో చర్చించి అమలు చేస్తామని తెలిపారు. మరో ఆరు నెలల్లో ఆ డాక్యుమెంట్ అమలుకు తెచ్చే ముందు, దానిలోని అంశాలపై సమగ్ర అధ్యయనం, సంబంధిత వర్గాలతో సమీక్ష, అభిప్రాయ సేకరణ వంటి చర్యలు ఉంటాయని చెప్పారు. ఇష్టం వచ్చినట్టు చేపట్టిన మఠాల నిర్మాణాలపై చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. ఇంకా మౌలికంగా తిరుమలలో పార్కింగ్ సమస్య, బాలాజీ బస్టాండ్ తరలింపు, వ్యక్తుల పేర్లతో ఉన్న అధితి గృహాల పేర్ల మార్పు, మఠాల, అధితి గృహాల నిర్మాణాల, పరిధుల పున: సమీక్ష, ప్రత్యేక చెత్త నిర్వహణ వ్యవస్థ నిర్మాణం వంటి అంశాలు ఉంటాయని



తెలిపారు. చేపట్టిన, చేపట్టే నిర్మాణాలు ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఉండేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

**అలిపిరి వద్ద ట్రాన్సిట్ వ్యవస్థ ఏర్పాటుకు అధ్యయనం**

అలాగే తిరుమల క్షేత్రం 11మైళ్ళ చదరపు విస్తీర్ణం కలిగి ఉన్నా 1.16 చదరపు మైళ్ళ పరిధి మాత్రమే వినియోగంలో ఉందన్నారు. కనుక పెరిగే భక్తులకు పూర్తి స్థాయిలో అన్ని వసతి సౌకర్యాలు కష్టతరం అవుతోందన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని తిరుపతిలోని అలిపిరి వద్ద భక్తులకు తాత్కాలిక వసతి వ్యవస్థను ఏర్పాటు చేసి సమయానికి దర్శనానికి తిరుమలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలనే అంశం పై అధ్యయనం చేయనున్నట్టు కూడా శ్యామలరావు తెలిపారు.

## సంక్రాంతి నుంచి మీతో మీ చంద్రబాబు




అమరావతిః ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన ఏ పని చేసినా అందులో ముందు చూపు, భవిష్యత్ దర్శనం ఉంటాయి. ఆధునిక సాంకేతికతను ప్రజాప్రయోజనాలకు అనుగుణంగా వినియోగించుకుని సత్ఫలితాలు సాధించడం ఆయన ప్రత్యేకత. అయితే ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, వాటి ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధి, ప్రయోజనాలను జనాలకు వివరించి చెప్పేందుకు ఇప్పటి వరకూ ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదు. ప్రజా సమస్యలను నేరుగా వారి నుంచే తెలుసుకోవడం కోసం చంద్రబాబు డయల్ యువర్ సీఎం అనే కార్యక్రమం ద్వారా 1995లోనే శ్రీకారం చుట్టారు. ఆ ప్రేరణ, స్ఫూర్తితోనే ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ప్రారంభించారని చెప్పవచ్చు. సరే ఆ విషయం పక్కన పెడితే ఇప్పుడు చంద్రబాబు మరో సారి ప్రజల నుంచి నేరుగా వారి సమస్యలను తెలుసుకోవడానిక వినూత్నంగా వారితో ముఖాముఖీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆధునిక సాంకేతికతను జోడించి డయల్ యువర్ సీఎం, ప్రధాని మన్ కీ బాత్ ల మేలు కలయికగా, వాటి అప్ డేటెట్ వెర్షన్ గా చంద్రబాబు నేరుగా ప్రజలతో మాట్లేడే విధంగా మీతో మీ చంద్రబాబు అనే కార్యక్రమం రూపొం దుతోంది. అసెంబ్లీ వేదికగా బుధవారం ఈ విషయాన్ని చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం సంక్రాంతి నుంచి ఆరంభయమ్యే అవకాశాలున్నాయంటున్నారు.

## లోకాయుక్త హెచ్ఆర్సి కార్యాలయాల తరలింపు ఉండదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : త్వరలోనే నూతన టెక్స్టైల్స్ పాలసీ తీసుకురానున్నట్లు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పార్క్ పై టిడిపి ఎమ్మెల్యే జయ నాగేశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సవితా సమాధానం చెప్పారు. 2015 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేనేతలకు ఆసరాగా ఉండేలా ఎమ్మిగనూరులో టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటుకు నిర్ణయించారన్నారు. నీకు సంబంధించి 90 ఎకరాలను కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారన్నారు. తరువాత జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల మాదిరిగా చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైంది అన్నారు. పేదల ఇళ్ల పేరుతో ఎమ్మిగనూరు టెక్స్టైల్స్ పార్కులో 14 ఎకరాలను వైసీపీ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నిర్ణయం పై తాము కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి టెక్స్ టైల్స్ పార్క్ భూములను కాపాడామని స్పష్టం చేశారు.

## విజయసాయిరెడ్డిపై విచారణ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిపై ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) దాఖలు చేసిన పిటిషన్ పై గురువారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. వ్యక్తిగత దుష్ప్రవర్తనపై విజయసాయిని విచారించాలని ఐసీఏఐ నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులను రద్దు చేయాలంటూ విజయసాయి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నోటీసులను రద్దు చేస్తూ గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు ఇచ్చింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను ఐసీఏఐ డివిజన్ బెంచ్ లో సవాల్ చేసింది. వృత్తిపరమైన ప్రవర్తన నియమావళిని విజయసాయి ఉల్లంఘించారని, ఆయనపై విచారణకు అనుమతినివ్వాలని ఐసీఏఐ కోరింది. కేసు పూర్వపరాలను పరిశీలించకుండానే నోటీసులను రద్దు చేయడం సరికాదని తెలిపింది. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

## కాగ్ అధిపతిగా సంజయ్ మూర్తి ప్రమాణ స్వీకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతిష్టాత్మక భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ కు చెందిన కొండ్రు సంజయ్ మూర్తి చేపట్టారు. కాగ్ () అధిపతిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ పదవి చేపట్టిన తొలి తెలుగు వ్యక్తిగా సంజయ్ మూర్తి అరుదైన ఘనత సాధించారు. అమలాపురం మాజీ ఎంపీ కేఎస్ఆర్ మూర్తి కుమారుడు సంజయ మూర్తి. 1964 డిసెంబరు 24న జన్మించిన ఆయన.. మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ చదివారు. 1989లో ఐఏఎస్ అధికారిగా హిమాచల్ ప్రదేశ్ కేడర్ కు ఎంపికై, ఆ తర్వాత కేంద్రం సర్వీసుల్లో పనిచేశారు. 2021 సెప్టెంబరు నుంచి జాతీయ ఉన్నత విద్యా కార్యదర్శిగా పనిచేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం అమలులో క్రియాశీలక పాత్ర పోషించారు.

## సంచార జాతుల సంక్షేమానికి పెద్దపీట



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంచార జాతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యుల ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి రాష్ట్ర సంచార జాతుల అభివృద్ధి మండలి సభ్యులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, సంచార జాతుల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రచించారన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో వారికి ఉపాధి, నివాస భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. సీడ్ పథకం ద్వారా సంచార జాతులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణ ఇవ్వడంతో పాటు సబ్సిడీ రుణాలు అందించే ఆలోచన చేస్తున్నామన్నారు. సంచార జాతుల మహిళలతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. సంచార జాతుల వారు స్థిర నివాసం ఉండేలా నివాస గృహాలను నిర్మించి ఇచ్చే ఆలోచన కూడా చేస్తున్నామన్నారు. వారి పిల్లలకు విద్యా సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## మంత్రి సవితకు సీపీఐ రామకృష్ణ అభినందనలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అభినందించారు. ఈ మేరకు గురువారం అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో నాలుగో బ్లాక్ లో ఉన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు అభినందనలు తెలిపారు. సాహసోపేతమైన నిర్ణయమని, బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని రామకృష్ణ కొనియాడారు.

### రాయచోటిలో ఎన్‌సీసీ యూనిట్ ఏర్పాటుకు
# ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- రాష్ట్ర రవాణా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కాకినాడ బెటాలియన్ ఎన్సిసి అధికారులు సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వ్యక్తిగత క్రమశిక్షణ నాయకత్వం ఆత్మవిశ్వాసం వంటి అంశాల పెంపొందించడంలో ఎన్ సీ సీ యూనిట్లు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎన్సీసీ కాకినాడ గ్రూప్ కమాండర్ కర్నూల్ అగర్వాల్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాజమండ్రిలో 15 నుంచి 20 ఎకరాల భూమి కేటాయింపుకు సహకరించి ఎన్సిసి అకాడమీ ఏర్పాటుకు ఆవశ్యకతను మంత్రికి వివరించారు. ఎన్సిసి సాధించిన విజయాలు కార్యక్రమాల గురించి చర్చించారు. క్యాడెట్లు అందించిన ఆదర్శప్రాయమైన సహకారాన్ని ముఖ్యంగా ఇటీవల విజయవాడ వరదల సమయంలో వారి సహాయ చర్యలు, సామాజిక సేవ, సమాజ అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొన్నందుకు మంత్రి వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సామాజిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు కల్నల్ రితిన్ అగర్వాల్, లెఫ్టినెంట్ కల్నల్ అనిల్ కుమార్ మెహరా, శిక్షణ అధికారి ఎన్సిసి క్యాడేట్ లను అంబాసిడర్లుగా చేర్చామని తెలిపారు. మంత్రి హామీ ఇచ్చి దేశ నిర్మాణంలో ఎన్సిసి పాత్రను ప్రశంసించారు.

# ఏపీలో మరోసారి భారీ వర్షాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెవెన్యూ శాఖ (విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. రైతులు తక్షణమే వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలు జిల్లాలలో వరి కోతల సీజన్ ప్రారంభం కావడంతో ప్రత్యేకించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విపత్కర పరిస్థితులను రైతులు ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుండగా, ఈ ప్రభావంతో ఈనెల 23న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందన్న అంచనాలు ఉన్నాయని సిసోడియా తెలిపారు.

## కర్నూలులో
# బెంచ్ ఏర్పాటుకు తీర్మానం

- ఏకసభ్య తీర్మానాన్ని ఆమోదించిన అసెంబ్లీ
- మిషన్ రాయలసీమతో సస్యశ్యామలం చేస్తాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అధికార వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాల్లో సమగ్రాభివద్ధి సాధ్యమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటునకు నిర్ణయించామని, ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బుధవారం కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపామని.. లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి అక్కడే ఉంటాయన్నారు. అమరావతి కూడా చాలా సార్లు చెప్పామని.. మూడు రాజధానులు అని చెప్పి మూడు ముక్కలాట ఆడారని మండిపడ్డారు. మన రాజధాని అమరావతి అని విశాఖ, కర్నూలు వాసులు కూడా ఆమోదం తెలిపారన్నారు. రాయలసీమ రాళ్ల సీమగా మారిపోతుంది అని అనుకున్నప్పుడు బచావత్ అవార్డు ప్రకారం రాయలసీమకు నీళ్లు తీసుకువెళ్ళామన్నారు. తెలుగుగంగా, హంద్రీనీవా, నగరీ, గాలేరు ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించి పూర్తిచేసిందన్నారు.

**రాయలసీమలోనే ఎక్కువ అవకాశాలు...**

రాయలసీమకు ఉన్న అవకాశాలు చాలా ఎక్కువ అని.. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఎయిర్ పోర్టులు రాయలసీమకు దగ్గర అని తెలిపారు. ఈ అవకాశాలను ఉపయోగించుకుంటే సీమ అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. తిరుపతి, కడప, ఓర్వకల్లు, పుట్టపర్తిలలో నాలుగు ఎయిర్ పోర్టులు రాయలసీమలోనే ఉన్నాయన్నారు. రాయలసీమను ఎడ్యుకేషన్ హబ్‌గా చేయడానికి ఎంతో ముందుకు వెళ్లిందన్నారు. మిషన్ రాయలసీమలో చెప్పిన ప్రతి హామీని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిచేస్తుందని తెలిపారు. రాయలసీమలో నీటి సమస్యను ఎదుర్కోనేందుకు డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇచ్చామన్నారు. తిరుపతి హార్డ్ వేర్ హబ్‌గా తయారైతే కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులను కేంద్రం ఇస్తే.. రెండు రాయలసీమలో పెట్టామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీని పెట్టడంతో పాటు కర్నూలు నగరం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈరోజు హైకోర్టు బెంచ్‌ను కర్నూలులో పెట్టడానికి నేడు సభలో తీర్మానం చేస్తున్నామని.. సభ్యులు ఈ తీర్మానాన్ని సమర్థించాలని కోరుతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై చేసిన తీర్మానాన్ని ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. **స్వాగతిస్తున్నాం.. ఇది హర్షణీయం :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానాన్ని మంత్రి ఎండీఫరూక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ప్రయత్నం ఎంతో ఆనందించదగ్గ పరిణామమన్నారు. వైసీపీ వచ్చాక మూడు రాజధానులు పేరుతో కర్నూలులో న్యాయ రాజధాని అని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు.



# వైసీపీ పాలనలో రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి

- గంజాయిని కూకటివేళ్లతో పెకిలిస్తాం : హోంమంత్రి అనిత
- చంద్రగిరి యువగళం యాత్రలో గంజాయి ప్రభావం ప్రత్యక్షంగా చూశా
- గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లపై పీడీ యాక్ట్ కేసులు, ఆస్తులు జప్తు
- 25 వేల కిలోల గంజాయి స్వాధీనం, 916 మందిపై కేసులు
- శాసనసభలో సభ్యుల ప్రశ్నలకు హోంమంత్రి అనిత సమాధానం



అమరావతి: గత ఐదేళ్ల వైసీపీ పాలన వల్ల రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిందని శాసనసభలో హోంమంత్రి అనిత వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలన, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టే అంశంపై శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (రాజమండ్రి) , రెడ్డప్పగారి మాధవిరెడ్డి(కడప), సుందరపు విజయ్ కుమార్ (యలమంచిలి) అడిగిన ప్రశ్నలకు ఆమె గురువారం జరిగిన సభలో సమాధానం ఇచ్చారు. 2014-19 ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పాలనతో పోలిస్తే 2019 - 24 మధ్య వైసీపీ ప్రభుత్వ హయాంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గంజాయిని పెంచి పోషించిందని ఆరోపించారు. గత ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ ఏనాడూ గంజాయిపై ఒక్క రివ్యూ కూడా చేయలేదని విమర్శించారు. అందుకే ఏజెన్సీ ఏరియాల నుంచి చిన్నపిల్ల స్కూల్ బ్యాగుల్లోకి గంజాయి వచ్చి చేరిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఒక తల్లి, తన బిడ్డను తీసుకొచ్చి నారా లోకేష్ గారిని కలిసి గంజాయి బారిన పడిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి గుర్తు చేశారు. గంజాయి వల్ల తమ జీవితాలు ఎంత నాశనమయ్యాయో ఆ తల్లి నాడు లోకేశ్ కి వివరిస్తూ కన్నీరు పెట్టిన సంగతిని ప్రస్తావించారు. అప్పుడే మంత్రి నారా లోకేష్ గారు.. అధికారంలోకి రాగానే గంజాయిపై దృష్టి పెట్టాలని నిర్ణయించారన్నారు. గంజాయి రవాణా రాష్ట్రమంతటా జరుగుతున్నా.. వైసీపీ పాలనలో చెక్ పోస్టుల్లో కనీసం సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేదని హోంమంత్రి మండిపడ్డారు. ఐదు నెలల పాలనలో సుమారు 25 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగలిగామన్నారు. 916 మందిపై కేసులు కూడా నమోదు చేసినట్టు స్పష్టం చేశారు. తాజాగా రాజమండ్రిలో ఒక ఫార్మాసిస్ట్.. జైల్లో ఉన్న నిందితుడికి గంజాయి అందించిన ఘటనలో నిఘా అధికారులు అతన్ని గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపించడమే అప్రమత్తతకు ఒక ఉదాహరణగా వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో గంజాయి నేరస్థులపై పీడీ యాక్టులతో పాటు వారి ఆస్తులు స్వాధీనం చేసుకునేలా కఠిన చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి నిర్మూలన కోసం ఇప్పటికే 469 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు.

## కూటమి నుంచి
# 12 స్థానాలకు దరఖాస్తులు

- వైసీపీ నుంచి పెద్దిరెడ్డితో సహా నలుగురు నామినేషన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పీఏసీ ఛైర్మన్ పోస్ట్ జనసేన ఎమ్మెల్యే పులిపర్తి రామాంజనేయులుకు దక్కనుంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయన పేరును ప్రతిపాదించారు. ఇక కొద్దిసేపట్లో పులిపర్తి పేరును ప్రకటిం చడం లాంఛనంకానుంది. కాగా, పీఏసీ లోని మొత్తం 12మందిని ఎన్నుకునేందుకు గురువారం నామినేషన్ కార్యక్రమం నిర్వ హించారు. కూటమి తరుపును అసెంబ్లీ నుంచి 9 మంది, మండలి నుంచి 3 తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

**వైసీపీకి ఎదురుదెబ్బ :** అసెంబ్లీ నుంచి వైసీపీ తరపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేయగా, మండలి నుంచి ముగ్గురు సభ్యులు నామినేషన్ అందజేశారు.. కాగా, అసెంబ్లీ నుంచి పీఏసీ సభ్యుడిగా ఎన్నిక కావాలంటే 20 ఓట్లు అవసరం.

DBS

## వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **29.11.2024**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **29.11.2024న ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 13633513 | మెతుకు అలివేలు | ఎ.ఎస్.రావు నగర్, హైదరాబాద్ | 210.70 | 180.00 |
| 13633537 | మెతుకు అలివేలు | ఎ.ఎస్.రావు నగర్, హైదరాబాద్ | 145.10 | 140.50 |
| 47730052 | సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ ఆదిల్ | మెహదీపట్నం, హైదరాబాద్ | 156.50 | 123.10 |
| 34436390 | బి మంజుల | జడ్చర్ల | 31.50 | 30.50 |
| 34436451 | బి మంజుల | జడ్చర్ల | 66.90 | 65.00 |
| 34437073 | జె శ్రీదేవి | జడ్చర్ల | 14.60 | 14.60 |
| 34437499 | కందనోల నాగరాజు | జడ్చర్ల | 30.00 | 30.00 |
| 34437505 | కందనోల నాగరాజు | జడ్చర్ల | 25.70 | 24.00 |
| 34436691 | పెద్ది భగవతి | జడ్చర్ల | 59.00 | 55.90 |
| 96234678 | అవంచ ఉమా రాణి | మహబూబ్‌నగర్ | 19.10 | 18.30 |
| 96237645 | మహమ్మద్ ఇర్ఫాన్ అలీ | మహబూబ్‌నగర్ | 24.40 | 24.40 |
| 96237283 | మహమ్మద్ విఖుర్ అహ్మద్ | మహబూబ్‌నగర్ | 20.40 | 19.20 |
| 14937894 | మల్లేష్ యాదవ్ బండ | బోడుప్పల్ | 44.50 | 44.50 |
| 14937900 | మల్లేష్ యాదవ్ బండ | బోడుప్పల్ | 42.80 | 42.80 |
| 61239744 | కె కవిత | రామచంద్రాపురం, హైదరాబాద్ | 373.20 | 341.40 |
| 61236205 | మహమ్మద్ గౌస్ | రామచంద్రాపురం, హైదరాబాద్ | 69.50 | 67.00 |
| 61236171 | మహమ్మద్ గౌస్ | రామచంద్రాపురం, హైదరాబాద్ | 77.90 | 77.90 |
| 61236384 | నందిని సిరిపురం | రామచంద్రాపురం, హైదరాబాద్ | 6.40 | 5.70 |
| 61239430 | రాచమల్ల సత్యవతి | రామచంద్రాపురం, హైదరాబాద్ | 12.00 | 12.00 |
| 61238921 | శశికాంత్ రెడ్డి గుర్రాల | రామచంద్రాపురం, హైదరాబాద్ | 48.40 | 48.40 |
| 56337993 | పాతూరి నవీన్ | పొన్నాల్ | 55.40 | 50.50 |
| 56338044 | వడ్ల ప్రకాష్ | పొన్నాల్ | 26.20 | 24.60 |

తేది : 20.11.2024
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

# ఐటీ హబ్‌గా విశాఖపట్నం

- డాటా సెంటర్ పాలసీ రూపకల్పన
- ఐటీ ఎకో సిస్టం ఏర్పాటు కోసం ప్రయత్నాలు
- త్వరలో ఐటీ పాలసీ : మంత్రి లోకేష్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఒకే రాష్ట్రం ఓకే రాజధాని అన్న నినాదం కూటమి ప్రభుత్వానిదని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఆదే సమయంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. విశాఖపట్నాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని గతంలోనే హామీ ఇచ్చామని తెలిపారు. దాని కోసమే డా టా సెంటర్ పాలసీని కూడా రూపకల్పన చేశామని చెప్పారు. ఈరోజు(గురువారం) అసెంబ్లీలో ఐటీ పాలసీపై చర్చ జరిగింది. ఈ సభలో మంత్రి నారా లోకేష్ పలు కీలక విషయాలు వెల్లడించారు. జగన్ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలకు సంబంధించిన ఒక్క కాన్ఫరెన్స్ కూడా నిర్వహించలేదని చెప్పారు. వైసీపీ హయాంలోని ఐటీ మంత్రి గుడ్డూ-కోడి అంటూ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లో ఐటీ మంత్రి ఇలా ఉంటారా అంటూ కూడా గతంలో కొందరు మాట్లాడారని గుర్తుచేశారు. గడచిన ఐదు నెలల్లో చాలా ఐటీ సంస్థలతో సమావేశాలు నిర్వహించామని తెలిపారు. **విశాఖలో టీసీఎస్ క్యాంపస్ :** "మూడు నెలల్లో టీసీఎస్ సంస్థ విశాఖలో క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది. విశాఖపట్నంలో ఐటీ ఎకో సిస్టం ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నాం. డేటా సెంటర్లు హైదరాబాద్, ముంబై, చెన్నైలో మాత్రమే ఉన్నాయి. డేటా సెంటర్లపై 300 బిలియన్ డాలర్లు వ్యయం చేస్తున్నారు. టీడీపీ తెచ్చిన డేటా సెంటర్ పాలసీ ప్రకారం అవి వస్తే విశాఖ ప్రపంచ డేటా సెంటర్ అయి ఉండేది. ఐటీ కంపెనీలు రావాలంటే సామాజిక మౌలిక సదుపాయాలు కూడా ఉండాలి. అందుకే భోగాపురం లాంటి అంతర్జాతీయ విమానాశ్రయం వేగంగా నిర్మిస్తున్నాం.అలాగే వేలాది హోటళ్లు కూడా ఏర్పాటు కావాల్సి ఉంటుంది. అందుకే టూరిజం పాలసీ కూడా రూపొందించాం, పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. విశాఖపట్నంకు గ్రేడే ఆఫీసు స్పేస్ , నివాస స్థలాలు కూడా ఉండాలి. అందుకే రియల్ ఎస్టేట్ కంపెనీలతోనూ చర్చిస్తున్నాం.పెండింగ్ ఇన్సెంటివ్‌లు చెల్లించేందుకు బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించాం. శాసనసభ సమావేశాలు ముగిసిన అనంతరం ఐటీ కంపెనీలకు ప్రోత్సాహకాలు అందిస్తాం.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టాలని టీసీఎస్ చంద్రశేఖరన్ చెప్పారు. కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్లపై రిలయన్స్‌కు అభినందనలు తెలియచేస్తే వారు ఏపీలో 700 యూనిట్లు పెడతామని హామీ ఇచ్చారు" అని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 02.12.2024 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.
**MEDAK DISTRICT - CHEGUNTA:** 402100279, 402100367, 402100576, 402100650, 402100664, 402100712, 402100769, 402100820, 402100888, 402100934, 402100936. **MEDAK:** 185900254, 185900288, 185900344, 185900425, 185900533, 185900549, 185900581, F10785. **RAMAYANPET:** 3261000309, 3261000328, 3261000343, 3261000370, 3261000406, 3261000468, 3261000688, 3261000699, 3261000703, 3261000714, 3261000719, 3261000727, 3261000747, 3261000749, 3261000753, 3261000781, 3261000799, 3261000802, 3261000821, 3261000829, 3261000834, F16167. **TUPRAN:** 425000161, 425000190, 425000284. **VIKARABAD DISTRICT - PARGI:** 258800424, 258800428, 258800560, 258800609, 258800716, 258800764, 258800771, 258800814, 258800900, 258800926, 258800948, 258800955, 258800960, 258800986, 258800996, 258801064, 258801080. **TANDUR:** 396100231, 396100630, 396100714, 396100750, 396100793, 396100810, 396100820, 396100830, 396100836.
వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 12.12.2024 ఉ.10.00 గం.లకు **CHEGUNTA:** Muthoot FinCorp Ltd., First Floor, Durgam Srinivas Rao Building, 31533, Main Road, Above MRF Showroom, Chegunta, Telangana - 502255. **PARGI:** Muthoot FinCorp Ltd., First Floor, Door No:7, Above Hero Showroom, Opp: Vignan Jr Collage, Bijapur Highway Road, Pargi Vikarabad Dist, Telangana - 501501. లో వేలం వెయ్యబడతాయి. వేలం లో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.
ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

## Office of Returning Officer
## Cosmos Co-op. Bank Ltd.

Cosmos Tower, 1st Floor, Plot No.6, ICS Colony, University Road, Ganeshkhind, Pune- 411007
Phone No.- 020-67085337/38, Email ID : cosmoselectionro2024@cosmosbank.in

**NOTICE (Only for Members)**

As provided under Multistate Co-operative Societies Act 2002, Rules there under and Bye-laws of the Bank, Special General Meeting for the Election to Board of Directors of Cosmos Co-operative Bank Ltd., for the period 2024-2025 to 2029-2030 will be conducted on Sunday, 15th December 2024. Accordingly, 2 types of Members' list of the Bank as on 31/10/2024, as per following details, are displayed in the office of the Returning Officer on the above-mentioned address and all branches of the Bank: -

1. List of all Members eligible for voting.
2. List of ineligible Members.
   a) Members who are defaulters.
   b) Members who are not, 'Active Member'.
   c) Members who are Employees/Ex-employees of the Bank.

All Members should carefully check the lists of members and / or personal information mentioned in lists no. 1 and 2 (a, b and c). Any objections/complaints should be submitted in writing, along with the evidence to the office of the Returning Officer, from 23/11/2024 to 26/11/2024 between 11.00 a.m. to 3.00 p.m. at the above-mentioned office in person or through email provided above. The complaints/objections received after the specified date and time will not be taken into consideration.

**Election To The Board of Directors For The Period 2024-25 To 2029-30**

1. Number of directors to be elected- 13 (General-10, SC/ST-1 & Women-2)
2. Operation Area : 07 States (Maharashtra, Gujarat, Andhra Pradesh, Telangana, Tamilnadu, Karnataka and Madhya Pradesh)

**Election Programme For Board of Directors**

| Sr. No. | Particulars | Date / Time | Place |
|---|---|---|---|
| 1. | Publication of Provisional List of Members/Delegates, Eligible To Vote | 22/11/2024 (Friday), 11:00 Am | Head Office Pune and All branches |
| 2. | Time window for raising Objection to the Provisional List | 23/11/2024 To 26/11/2024 (Saturday To Tuesday). 11.00 Am To 3.00 Pm, Every Day | Returning Officer Office Pune |
| 3. | Scrutiny of objection received to the Provisonal List (if any) | 27/11/2024 To 30/11/2024 (Wednesday To Saturday), 11.00 Am To 3.00 Pm, Every Day | Returning Officer Office Pune |
| 4. | Publication of Final List of Members/Delegates, Eligible to Vote | 02/12/2024 (Monday), 11.00 Am | Returning Officer Office Pune / Head Office Pune and All branches |
| 5. | Issue and Filing of Nomination Form | 03/12/2024 To 06/12/2024 (Tuesday To Friday), 11.00 Am To 3.00 Pm Every Day | Returning Officer Office Pune |
| 6. | Display on Notice Board of the Society (at a conspicuous place) Nomination Forms received by Returning Officer | 06/12/2024 (Friday), 5.00 Pm | Returning Officer Office Pune |
| 7. | Scrutiny of Received Nomination Forms | 07/12/2024 (Saturday), 11.00 Am To 3.00 Pm | Returning Officer Office Pune |
| 8. | Publication of List of Valid Nominations | 07/12/2024 (Saturday), 5.00 Pm | Returning Officer Office Pune |
| 9. | Withdrawal of Nominations. | 08/12/2024 To 09/12/2024 (Sunday to Monday) 11.00 Am To 3.00 Pm | Returning Officer Office Pune |
| 10. | Publication of Final List of Contesting Candidates | 09/12/2024 (Monday), 05.00 Pm | Returning Officer Office Pune |
| 11. | Date of Polling, if Necessary | 15/12/2024 (Sunday), 08.00 Am To 04.00 Pm and All Those Who Have Entered Polling Station At 04:00 Pm Or Before Should Be Allowed To Cast Vote | Name of polling booth will be declared separately |
| 12. | Counting of votes | 19/12/2024 (Thursday), 08.00 Am Onwards | Counting Place will be declared separately |
| 13. | Declaration of Result of Board of Directors | 23/12/2024 (Monday), after Approval Of Cooperative Election Authrority, New Delhi On Format 19M | Head Office Pune |
| | **Election Programme of Office Bearer** | | |
| 1. | Announcement of Election Schedule<br>I. Time Window for filing Nomination<br>II. Time window for withdrawal<br>III. Display of list of the Contesting candidates | 24/12/2024 (Tuesday), After Declaration of Result of Board Members Election | Head Office Pune |
| 2. | Meeting of Newly Constituted Board and Publication of List for valid Nominations, Polling (if required) | 26/12/2024 (Thursday), 11.00 AM Onwards | Head Office Pune |
| 3. | Declaration of Result of Election of Office Bearers | After Approval of Co-operative Elections Authority, New Delhi on Format 19N | Head Office Pune |

Place : Pune
Date : 22/11/2024

**(Sanjay Raut)**
భారతదేశపు అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ అయిన లీడ్ గ్రూప్, విద్యార్థులు తమ సృజనాత్మకత, ప్రతిభ మరియు వృద్ధిని ప్రదర్శించుకునే అవకాశం కల్పిస్తూ, ప్రతిష్టాత్మక జాతీయ-స్థాయి ప్లాట్ ఫారమ్ యొక్క ఆరవ ఎడిషన్, నేషనల్ ఛాంపియన్‌షిప్స్ 2024 ను ప్రారంభిస్తున్నట్లు సంతోషంగా వెల్లడించింది! దాదాపు 3,000 కంటే ఎక్కువ లీడ్ గ్రూప్ పార్ట్‌నర్ పాఠశాలల నుండి 1.5 మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొననున్న ఈ ఛాంపియన్‌షిప్ , పోటీ కంటే చాలా ఎక్కువ-రేపటి నాయకులు, ఆలోచనా పరులు మరియు ఆవిష్కర్తలు తమ నిజమైన సామర్థ్యాన్ని కనుగొనడానికి ఇది ఒక వేదిక.

IIFL FINANCE | గోల్డ్ లోన్స్

**PUBLIC NOTICE**

The branch of IIFL Finance Ltd. located at No. 3/4 & 1041, Axagoni Baggayamma Complex, Beside Shiva Hotel, Mallapur Main Road, Medchal Narasimha Nagar, Hyderabad - 500076, will be merged with the below mentioned address with effect from 10th December, 2024.

**New Address: IIFL Finance Ltd., D. No. 3/5/255, 2, 1st Floor, Oxford High School, Krishna Nagar Main Road, Moula Ali HB Colony, Hyderabad, Telangana - 500040 India**

**Contact No. 90005 94532/90007 44037**

**All existing services can be availed at the new Location.**

**పబ్లిక్ నోటీస్**

నం. 3/4 & 1041, ఆక్సాగోని బగ్గాయమ్మ కాంప్లెక్స్, శివ హోటల్ పక్కన, మల్లాపూర్ మెయిన్ రోడ్, మేడ్చల్ నరసింహ నగర్, హైదరాబాద్ - 500076 వద్ద ఉన్న IIFL ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ 10 డిసెంబర్ నుండి అమలులోకి వచ్చే విధంగా దిగువ పేర్కొన్న చిరునామాతో విలీనం చేయబడుతుంది. , 2024.

**కొత్త చిరునామా : ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్, D. నం. 3/5/255, 2, 1వ అంతస్తు, ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్, కృష్ణ నగర్ మెయిన్ రోడ్, మౌలా అలీ HB కాలనీ, హైదరాబాద్, తెలంగాణ - 500040 భారతదేశం**

**నంబర్ : 90005 94532 / 90007 44037**

అమలులో ఉన్న ప్రస్తుత అన్ని సేవలను కొత్త ప్రదేశంలో పొందవచ్చు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

కమీషనర్, సమాచారం & ప్రజా సంబంధాలు, ఎసి గార్డ్స్, మసబ్‌ట్యాంక్, హైదరాబాద్

టెండరు ప్రకటన

నిట్ నెం.33/EE-29/SBZ/GHMC/2024-25, తేది: 21-11-2024


**పని పేరు:** “GHMC యొక్క వివిధ సర్కిల్‌లలో FOBల (ఎలివేటర్లు & ఎస్కలేటర్లు) నిర్వహణ” కోసం ప్రతిపాదన కోసం అభ్యర్థన. **బిడ్స్ సమర్పించుటకు వెబ్‌సైట్ నుండి ఆర్ఎఫ్‌పి డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 22-11-2024 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం:** 26-11-2024 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 29, సికింద్రాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్: 6309920591. మరిన్ని వివరాలను ఈ కార్యాలయం యొక్క @ http://w.ww.ghmc.gov.in టెండర్ నోటిఫికేషన్‌ల నోటీసు బోర్డులో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-29, సికింద్రాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC

DIPR.RO.No.6868-PP/CL/Advt/1/2024-25 , Dt: 21-11-2024

# నిజ్జర్ హత్యపై కెనడా కవ్వింపు చర్యలు

న్యూఢిల్లీః కెనడాకు చెందిన గ్లోబ్ అండ్ మెయిల్ వార్తాపత్రికలో ఈ కథనాన్ని ప్రచురించారు. ఇందులో పేరు చెప్పని కెనడా అధికారులను కోట్ చేస్తూ వార్త పబ్లిష్ చేశారు. 'ఖలిస్థానీ కార్యకర్తను చంపడానికి ప్లాన్ చేసినట్లు మోదీకి తెలుసు. ఈ కుట్రలో భారత జాతీయ భద్రతా సలహాదారు, విదేశాంగ మంత్రి కూడా ఉన్నారు.' అని నివేదిక పేర్కొంది. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణదీర్ జైశ్వాల్ స్పందించారు. 'మేం సాధారణంగా మీడియా కథనాలకు స్పందించం. కానీ కెనడా ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ.. వచ్చిన కథనంపై స్పందించాల్సి వచ్చింది. ఇటువంటి హాస్యాస్పదమైన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి ప్రచారాలు ఇప్పటికే దెబ్బతిన్న సంబంధాలను మరింత దారుణంగా చేస్తాయి.' అని చెప్పారు. ఖలిస్థానీ ఉగ్రవాది, కెనడియన్ పౌరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ గత ఏడాది జూన్‌లో వాంకోవర్‌లో హత్యకు గురయ్యాడు. ఆ తర్వాత కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో దీనిపై స్పందించారు. ఢిల్లీకి చెందిన ఏజెంట్ ప్రమేయం ఉందని ఆరోపించడంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంక్షోభం ఏర్పడింది. భారత హైకమిషనర్ సంజయ్ వర్మ, మరికొందరు దౌత్యవేత్తలకు హత్యతో సంబంధం కలిగి ఉందని కెనడా ఆరోపణలు చేసింది. భారత దౌత్యవేత్తలను దేశం నుంచి బహిష్కరించినట్లు కెనడా ప్రభుత్వం ప్రకటించింది. అక్టోబరు 14న ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను న్యూ ఢిల్లీ బహిష్కరించిన తర్వాత కెనడా, భారతదేశం మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. భారతదేశ హైకమిషనర్‌ను నిజ్జర్ కేసులో పేర్కొన్నందుకు వివాదం పెద్దగా అయింది. నిజ్జర్ నిషేధిత ఉగ్రవాద సంస్థ ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ వెనుక సూత్రధారి. పంజాబ్‌లో హిందూ పూజారి హత్యతో సహా పలు నేరాలకు సంబంధించి ఢిల్లీ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఉన్నాడు. అతడిని పట్టుకున్న వారికి రూ.10 లక్షల రివార్డు ఇస్తామని యాంటీ టెర్రర్ ఏజెన్సీ ఎన్ఐఏ ప్రకటించింది. అయితే ఆ తర్వాత అతడు హత్యకు గురయ్యాడు.






# ప్రధాని మోడీకి.. మరో రెండు అత్యున్నత పురస్కారాలు

● అవార్డులతో సత్కరించిన గయానా, డొమినికా దేశాలు ●మోడీకి 'ద ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆఫ్ గయానా' ప్రదానం
● డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్'తో సత్కారం ● మానవాళి శ్రేయస్సు కోసం కలసి నిరంతరం పనిచేయాలని ఆకాంక్ష
●తనకు అందిన పురస్కారాలు దేశ ప్రజలకు అంకితమన్న ప్రధాని

న్యూఢిల్లీ : గయానాలో అత్యున్నత జాతీయ పురస్కారం 'ద ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందుకున్నారు. ఈ పురస్కారాన్ని స్టేట్ హౌస్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో గయానా అధ్యక్షుడు డాక్టర్ మొహమద్ ఇర్ఫాన్ అలీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. ఆయన చూపుతున్న రాజనీతిజ్ఞతకూ, అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను సమర్థిస్తున్నందుకూ.. ప్రపంచానికి అపూర్వ సేవలను అందిస్తున్నందుకూ, భారత- గయానా సంబంధాలను బలోపేతం చేస్తున్నందుకూ గుర్తింపుగా 'ద ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని ప్రధానమంత్రి స్వీకరిస్తూ%ౡ% తనకు లభించిన ఈ సత్కారాన్ని భారతదేశ ప్రజలతో పాటు భారత ప్రజలకూ, భారత-గయానా ప్రజల మధ్య ఏర్పడిన సత్సంబంధాలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. గయానాలో తాను అధికారికంగా పర్యటించడం%ౡ% భారత-గయానా మైత్రిని మరింత శక్తిమంతం చేసేందుకు భారతదేశం కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గయానా అత్యున్నత జాతీయ పురస్కారాన్ని అందుకున్న ప్రధాని నరేంద్ర మోదీ నాలుగో విదేశీ నేత కావడం విశేషం. అంతకుముందు.. డొమినికా కూడా ప్రధానికి పురస్కారాన్ని అందజేసింది. కొవిడ్ సమయంలో తమ దేశానికి భారత్ అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఆ దేశ అధ్యక్షురాలు సిల్వానీ బర్టన్.. ప్రధాని మోదీని 'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్'తో సత్కరించారు. ఈ సందర్భంగా రెండు దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పురస్కారాలను కోట్లాది మంది భారత ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అవార్డు ప్రదానోత్సవం సందర్భంగా, డొమినికా ప్రధాని స్కెరిక్ ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. 2021లో కరోనా మహమ్మారి చీకటి రోజుల్లో భారత్ 70 వేల ఆస్ట్రాజెనికా టీకాలను ఉదారంగా అందించిందని, అది డొమినికాకు లైఫ్లైన్గా మారిందని ఆ దేశ ప్రధానమంత్రి స్కెరిట్ తెలిపారు. "ఇది మీ(ప్రధాని మోదీని ఉద్దేశించి) శాశ్వతమైన నాయకత్వ వారసత్వానికి, మానవత్వం పట్ల మీ నిబద్ధతకు, మాతో(డొమినికా) సహా ఇతర దేశాలపై మీరు వేసిన చెరగని ముద్రని చాలా ఉన్నతమైనది. మీరు అందించిన విరాళం, నిజమైన నాయకత్వానికి సరిహద్దులు లేవని సూచించడానికి ఒక శక్తిమంతమైన రిమైండర్. మీరు చేసిన ఈ ఒక్క సాయం, గ్లోబల్ పార్టనర్ షిప్, సౌత్ సౌత్ భాగస్వామ్యాన్ని ప్రతిధ్వనిస్తోంది" అంటూ కొనియాడారు. ఈ గౌరవం(మోదీకి ఇచ్చిన పురస్కారం) డొమినికా, భారత్ భాగస్వామ్య విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యం పట్ల మన దేశాలకు ఉన్న అంచంచలమైన అంకితభావం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే దృఢ సంకల్పం, ఐక్యత వల్ల వచ్చే శక్తిపై నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. "మీరు ఇచ్చిన ఈ స్ఫూర్తి, మన దేశాలను వేరు చేసే మహాసముద్రాలకు మించి విస్తరించి ఉందని మేము గుర్తించాము. మానవాళి శ్రేయస్సు కోసం మీరు చేసిన నిరంతర శ్రమకు, డొమినికా మాదిరిగానే, ప్రపంచం మొత్తం మీకు రుణపడి ఉంటుంది " అని ప్రధాని మోదీని ప్రశంసించారు స్కెరిట్.

# అదానీని అరెస్ట్ చేయాల్సిందే

**ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్**



హైదరాబాద్: గౌతమ్ అదానీని అరెస్ట్ చేయాల్సిందేనని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలో ముఖ్యమైన ప్రాజెక్టులు అదానీకే ఏ విధంగా దక్కుతాయని ఆయన ప్రశ్నించారు. 'సెకీ ఒప్పందాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టాలి. అదానీని అరెస్ట్ చేసి విచారిస్తే సెకీ అక్రమాలు వెలుగులోకి వస్తాయి. అదానీని అరెస్ట్ చేసే ధైర్యం ప్రధాని మోదీకి ఉందా..? అని ప్రశ్నించారు. అదానీ అరెస్ట్ అయితే ప్రధాని మోదీ అక్రమాలు బయటపడతాయి. అందుకే అదానీని మోదీ అరెస్ట్ చేయరు. అదానీ, మోదీ ఇద్దరూ ఒక్కటే. అదానీ విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై అమెరికా కోర్టులో కేసులు కూడా పెట్టారు. దేశంలో మాత్రం ఏ కేసు లేవు అని' రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. 'గౌతమ్ అదానీ వెనక ప్రధాని మోదీ ఉన్నారు. అదానీని మోదీ కాపాడుతున్నారు. చిన్న చిన్న దొంగతనాలు చేసే వారిపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతారు. అదానీపై కేసులు పెట్టరు. అదానీ విద్యుత్ అవినీతిపై పార్లమెంటు సమావేశాల్లో లేవనెత్తుతాం. అదానీని అరెస్ట్ చేయరు. ప్రధాని మోదీ ఆయనకు రక్షణ కవచంగా నిలబడ్డారు అని' రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# అదానీపై అమెరికాలో కేసు నమోదు

● భారత్ లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునే యత్నం
● భారత ప్రభుత్వ అధికారులకు రూ. 2,029 కోట్లు లంచం ఇచ్చారని ఆరోపణలు



న్యూఢిల్లీ: భారత్ లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునేందుకు భారత ప్రభుత్వ అధికారులకు రూ. 2,029 కోట్లు (%వి%265 మిలియన్లు) లంచం ఇచ్చారని ఆరోపిస్తూ అదానీ గ్రూప్ చైర్ పర్సన్ గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీ సహా మరో ఆరుగురిపై యూఎస్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపడంతో గౌతమ్ అదానీకి ఇబ్బందులు తలెత్తాయి. 2020 నుంచి 2024 మధ్య కాలంలో లంచాలు చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇదే సమయంలో బ్యాంకులు, ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు యత్నించినట్లు ప్రధాన ఆరోపణలుగా ఉన్నాయి. ఈ ఆరోపణల్లో అమెరికా ఇన్వెస్టర్ల నిధులు కూటా ఉండటంతో ఆ దేశం దర్యాప్తు ప్రారంభించింది. ముఖ్యంగా రెండు అంశాలపై ఆరోపణలు ఉన్నాయి. రెండు బిలియన్ డాలర్ల విలువైన రెండు సిండికేట్ రుణాలకు సంబంధించిన అంశం వీటిల్లో ఒకటి కాగా.. అంతర్జాతీయ ఫైనాన్సియల్ సంస్థలు ఇచ్చిన భరోసాను చూపి అమెరికా, ఇతర ప్రదేశాల్లోని ఇన్వెస్టర్లకు ఆఫర్ చేసిన ఒక బిలియన్ డాలర్ల విలువైన బాండ్లకు సంబంధించినది రెండో ఆరోపణ. యూఎస్ నేరారోపణ ప్రకారం.. గౌతమ్ అదానీ, అదానీ గ్రీన్ ఎనర్జీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సాగర్ అదానీ, అజూర్ పవర్ సీఈవో రంజిత్ గుప్తా, అజూర్ పవర్ లో కన్సల్టెంట్, సీఈవో రూపేష్ అగర్వాల్ యూఎస్ జారీదారు కోసం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అమెరికాలోని ఫారెన్ కరప్ట్ ప్రాక్టిసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ) ఉల్లంఘన జరిగినట్లు అక్కడి ఏజెన్సీలు చెబుతున్నాయి. అమెరికా కంపెనీలు, వ్యక్తులు విదేశాల్లో అవినీతి పనుల్లో భాగం కాకుండా చూడటమే దీని లక్ష్యం. దీని ఉల్లంఘన అక్కడ తీవ్రమైన నేరం కింద పరిగణిస్తారు. అమెరికా ప్రాసిక్యూటర్లు చేసిన నేరారోపణల ప్రకారం.. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ) కు 12 గిగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు భారత కంపెనీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. అంటే, రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలతో ఎస్ఈసీఐ ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంలోకి వచ్చింది. అయితే, విద్యుత్ సరఫరా ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి రాష్ట్రాల కంపెనీలు కొనుగోలుకు ఆసక్తి చూపలేదు. దీంతో అదానీ గ్రూప్ 2021 జులై నుంచి 2022 ఫిబ్రవరి మధ్య ఒడిశా, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు 265 మిలియన్ డాలర్లు ఇవ్వజూపినట్లు ఆరోపణలు ఉన్నాయి. తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపు పై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్తామని అదానీ గ్రూప్ పేర్కొంది.

# నెతన్యాహుపై ఐసీసీ అరెస్టు వారెంట్!



వాషింగ్టన్ : ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆయనతోపాటు మాజీ రక్షణశాఖ మంత్రి యోఆవ్ గల్లాంట్‌పైనా ఇవి జారీ అయ్యాయి. గాజాలో యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేక చర్యల ఆరోపణలపై.. ఈ ఇద్దరిపై ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసింది.

# పాకిస్తాన్ పౌరులకు యూఏఈ వీసాలు బంద్




యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పాకిస్తాన్ పౌరులకు వీసాలు ఇవ్వడాన్ని నిలిపివేసింది. దాంతో పాక్ పౌరులు, యూఏఈకి వెళ్లేందుకు వీసా సమస్యలను ఎదుర్కొంటున్నారు. పాకిస్థాన్ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు సైతం యూఏఈ వీసాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లుగా యూఏఈలోని పాకిస్థాన్ రాయబారి ఫైసల్ నియాజ్ తిర్మిజీ సైతం అంగీకరించారు. తమకు యూఏఈ వీసాలు రావడం లేదని పాకిస్థాన్‌లోని సామాన్యులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో యూఏఈలోని పాకిస్థాన్ ఎంబసీ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా నుంచి ఓ వీడియోను పోస్ట్ చేసింది. పాక్ రాయబారి ఫైసల్ నియాజ్ తిర్మిజీ మాట్లాడుతూ పాకిస్థానీలకు వీసాల జారీలో సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వీసాలు తీసుకువాలంలో రిటర్న్ టికెట్లతో పాటు హొటల్ బుకింగ్స్, 3వేల దిర్హామ్‌లు ఉండాలి. వాస్తవానికి పాక్ పౌరులు యూఏఈకి వెళ్తూ వీసా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. నకిలీ పత్రాలతో ప్రయాణించడంతో పాటు యూఏఈలో నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఆయా అంశాల ఆధారంగా పాకిస్థాన్ పౌరులపై నిషేధం విధించాలని యూఏఈ కేబినెట్ ప్రతిపాదించింది. ఈ విషయాన్ని పాక్ రాయబార కార్యాలయం ఇస్లామాబాద్‌కి అధికారికంగా సమాచారం ఇచ్చింది. ఇందులో పాకిస్థానీ జాతీయులు రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం.. దేశంలోని నిరసనలు చేయడం ఎమిరాటీ చట్టాలను ఉల్లంఘించడమేనని యూఏఈ అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. యూఏఈ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ కొందరు సోషల్ మీడియా వేదికగా పాకిస్థానీలు చేసిన పెట్టిన పోస్టులు దీనికి మరింత ఆజ్యం పోశాయి. నకిలీ డిగ్రీలు, ఫేక్ గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్‌లకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. ఇతర ప్రవాస దేశీయులతో పోలిస్తే దొంగతనాలు, మోసం, భిక్షాటన, వ్యభిచారం, మాదకద్రవ్యాల సంబంధిత నేర కార్యకలాపాల్లో పాకిస్థాన్ జాతీయుల ప్రమేయం ఎక్కువగా ఉందని అధికారులు పేర్కొంటున్నారు. భద్రతతో పాటు యూఏఈ జీరో టాలరెన్స్ విధానం ఈ సమస్యల తీవ్రతను నొక్కి చెబుతుందని.. ఆయా అంశాలపై కేబినెట్‌లో చర్చించి.. పాకిస్థానీ పౌరులకు వీసాలపై ఆంక్షలు విధించినట్లు యూఏఈ పేర్కొంది.



# కాగ్ అధిపతిగా తెలుగు అధికారి

● సంజయ్‌మూర్తి ప్రమాణస్వీకారం

ఢిల్లీ: ప్రతిష్ఠాత్మక భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొండ్రు సంజయ్‌మూర్తి చేపట్టారు. కాగ్ అధిపతిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ పదవి చేపట్టిన తొలి తెలుగు వ్యక్తిగా సంజయ్‌మూర్తి అరుదైన ఘనత సాధించారు. అమలాపురం మాజీ ఎంపీ కేఎస్ఆర్ మూర్తి కుమారుడు సంజయ్‌మూర్తి. 1964 డిసెంబరు 24న జన్మించిన ఆయన.. మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ చదివారు. 1989లో ఐఏఎస్ అధికారిగా హిమాచల్‌ప్రదేశ్ కేడర్‌కు ఎంపికై, ఆ తర్వాత కేంద్ర సర్వీసుల్లో పనిచేశారు. 2021 సెప్టెంబరు నుంచి జాతీయ ఉన్నత విద్యా కార్యదర్శిగా పనిచేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం అమలులో క్రియాశీలక పాత్ర పోషించారు. ఐఏఎస్ అధికారిగా వచ్చే నెలలో ఉద్యోగ విరమణ చేయాల్సిఉండగా, సంజయ్ సేవలను గుర్తించిన కేంద్రం ఈ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ స్థానంలో నియమితులైనవారు గరిష్ఠంగా ఆరేళ్లు కానీ, 65 ఏళ్ల వయసు వరకు కానీ కొనసాగడానికి వీలుంది. సంజయ్‌మూర్తి తండ్రి కేఎస్ఆర్ మూర్తి 1996లో కాంగ్రెస్ తరఫున అమలాపురం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. అంతకుముందు ఆయన కూడా ఐఏఎస్ అధికారిగా కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయిలో సేవలందించారు.000000మన ప్రధానికి మరో రెండు అత్యున్నత పురస్కారాలు అత్యున్నత అవార్డులతో మోడీకి గయానా, డొమినికా దేశాల సత్కరం జార్జ్‌టౌన్: భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరో అరుదైన గౌరవం లభించింది. గయానా, డొమినికా దేశాలు ప్రధానిని తమ అత్యున్నత పురస్కారాలతో సత్కరించాయి. ప్రస్తుతం గయానా పర్యటనలో ఉన్న మోదీ ఈ రెండు పురస్కారాలను అందుకున్నారు. ప్రపంచ దేశాలకు మోదీ అందిస్తున్న సహాయ సహకారాలకు గానూ.. గయానా కూడా తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రకటించింది. ఈ అవార్డును ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ నేడు భారత ప్రధానికి అందించారు. ఈ అత్యున్నత పురస్కారం స్వీకరించిన నాలుగో విదేశీ నేత మోదీనే కావడం విశేషం. అంతకుముందు.. డొమినికా కూడా ప్రధానికి పురస్కారాన్ని అందజేసింది. కొవిడ్ సమయంలో తమ దేశానికి భారత్ అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఆ దేశ అధ్యక్షురాలు సిల్వానీ బర్టన్.. ప్రధాని మోదీని నేడు 'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్'తో సత్కరించారు. ఈ సందర్భంగా రెండు దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పురస్కారాలను కోట్లాది మంది భారత ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

# కసబ్‌కు కూడా న్యాయంగా అవకాశమిచ్చాం

● యాసిన్ మాలిక్ కేసులో సుప్రీం వ్యాఖ్య ● పారదర్శక విచారణ కల్పించామని స్పష్టీకరణ




ఢిల్లీ: వేర్పాటువాది యాసిన్ మాలిక్‌ను కోర్టులో వ్యక్తిగతంగా హాజరుపర్చాలన్న ఆదేశాల మేరకు సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. మన దేశంలో ఉగ్రవాది అజ్మల్ కసబ్ కేసు విచారణ కూడా న్యాయబద్ధంగానే జరిగిందని గుర్తుచేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రాస్ ఎగ్జామినేషన్ ఎలా చేయగలమని ప్రశ్నించింది. 1990లో శ్రీనగర్ శివారులో నలుగురు ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది హత్య కేసు, 1989లో రుబయా సయీద్ (అప్పటి హోంమంత్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె) కిడ్నాప్ కేసులో వేర్పాటువాది యాసిన్ మాలిక్ (%ఘింఅఅ మీఝశ్రీఅఎ%) ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసుల విచారణకు మాలిక్ వ్యక్తిగతంగా హాజరుకావాలని జమ్మూ కోర్టు గతంలో ఆదేశించింది. అయితే, ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సీబీఐ (%జదీ×%) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విడాకుల కేసు తేలేవరకూ అత్తవారింట ప్రయోజనాలపై భార్యకూ హక్కు దీనిపై గతంలో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం జమ్మూ కోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. తాజాగా గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. "భద్రతా కారణాల రీత్యా మాలిక్‌ను జమ్మూకు తీసుకెళ్లలేం. సాక్ష్యుల భద్రత కూడా మాకు ముఖ్యమే. గతంలో ఓ సాక్షిని హత్య చేశారు. లాయర్‌ను పెట్టుకోకుండా మాలిక్ ట్రిక్స్ ఉపయోగిస్తున్నాడు. అతడు సాధారణ క్రిమినల్ కాదు. లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌తో అతడికి సంబంధాలున్నాయి. గతంలో చాలాసార్లు సయీద్‌ను కలిసేందుకు పాక్‌కు వెళ్లాడు. ఇలాంటి కేసుల్లో మేం కేవలం పుస్తకాల్లో ఉన్నట్లు చేయలేం" అని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "కోర్టుకు తీసుకెళ్లకపోతే వీడియో కాన్ఫరెన్స్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ ఎలా చేయగలం? జమ్మూలో ఇంటర్నెట్ సదుపాయం అంతంతమాత్రంగానే ఉంటుంది. మన దేశంలో ఉగ్రవాది అజ్మల్ కసబ్‌కు కూడా పారదర్శక విచారణ ఎదుర్కొనేలా అవకాశాలు కల్పించాం" అని వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను వచ్చే గురువారానికి వాయిదా వేసింది. ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన కేసులో యాసిన్ మాలిక్‌కు జీవితఖైదు పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు తిహాడ్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. గతేడాది జులైలో అతడు ఉన్నట్టుండి సుప్రీంకోర్టులో కన్పించడం సంచలనంగా మారింది. ఎలాంటి ఆదేశాలు లేనప్పటికీ యాసిన్ మాలిక్‌ను కోర్టుకు తీసుకురావడంపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. దీనిపై అప్పట్లో పలువురు తిహాడ్ జైలు అధికారులపై వేటు కూడా పడింది.

# అప్పుడే శంఖం పూరించిన ఆప్ అధినేత

● వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు
● 11 మంది అభ్యర్థులతో ఆప్ తొలి జాబితా ప్రకటన
● బీజేపీ, కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికే అవకాశం



న్యూఢిల్లీః వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ శాసనసభకు ఎన్నికలు జరగనుండగా.. మూడు నెలల ముందే ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సమర శంఖం పూరించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించి.. సంచలనానికి తెరతీశారు. మొత్తం 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఛత్తర్‌పూర్ నుంచి బ్రహ్మ సింగ్ తన్వార్, కిరాడి నుంచి అనిల్ ఝా, విశ్వాస్ నగర్ నుంచి దీపక్ సింగ్లా, రోహతాస్ నగర్ నుంచి సరితా సింగ్, లక్ష్మీ నగర్ నుంచి బీబీ త్యాగి, బదార్‌పూర్ నుంచి రామ్ సింగ్, సీలమ్‌పూర్ నుంచి జుబీర్ చౌధురి, సీమాపురి నుంచి వీర్ సింగ్ ధిగాన్, ఘోండా నుంచి గౌరవ్ శర్మ, కర్వాల్ నగర్ నుంచి మనోజ్ త్యాగి, మాటియాలాలో సోమేశ్ షౌకీన్ పేర్లను కేజ్రీవాల్ ఖరారు చేశారు. 11 మంది అభ్యర్థుల జాబితాలో ఆరుగురు ఇతర పార్టీల నుంచి వచ్చినవారే. వీరిలో ముగ్గురు బీజేపీ, ముగ్గురు కాంగ్రెస్ నుంచి వచ్చివారు కావడం గమనార్హం. ఛత్తర్‌పూర్, కిరాడీ అభ్యర్థులుగా ఖరారైన బ్రహ్మ సింగ్ తన్వార్, అనిల్ ఝాలు బీజేపీ మాజీ ఎమ్మెల్యేలు. వీరు ఈ ఏడాది ఆ పార్టీకి రాజీనామా చేసి ఆప్‌లో చేశారు. వీరు ఇరువురూ రెండుసార్లు ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలిచారు. ఇక, దీపక్ సింఘ్లా కిందటి ఎన్నికల్లో బీజేపీ నేత ఓమ్ ప్రకాశ్ శర్మ చేతిలో ఓటమిపాలయ్యారు. సరితా సింగ్ ఆప్ విద్యార్థి విభాగం ఛత్ర యువ సంఘర్షణ సమితి అధ్యక్షురాలు. రోహతాస్ నగర్ నుంచి గతంలో గెలిచారు. బదార్‌పూర్ నుంచి ప్రకటించిన రామ్ సింగ్ నేతాజీ రెండుసార్లు ఎమ్మెల్యే. సీలమ్‌పూర్ నుంచి అభ్యర్థిగా పోటీచేయబోయే జుబైర్ చౌధురి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ నేత మతీన్ అహ్మద్ కుమారుడు. వీర్ సింగ్ కూడా గతంలో కాంగ్రెస్‌లో ఉన్నారు. సీమాపూర్ నుంచి ఆయన మూడుసార్లు విజయం సాధించారు. ఘోండా నుంచి పోటీచేయబోయే గౌరవ్ శర్మ ఆప్ జాతీయ సంయుక్త కార్యదర్శి... మాటియాలాలో పోటీచేయబోయే సోమేశ్ షౌకీన్ కూడా కాంగ్రెస్ పార్టీ గెలిచిన మాజీ ఎమ్మెల్యే. ఆయన ఈ ఏడాది ఆప్‌లో చేరారు.



# ఉక్రెయిన్‌పై అణు రహిత క్షిపణి ప్రయోగం

● ఉక్రెయిన్-రష్యా మధ్య రాజుకున్న యుద్ధం ● దెబ్బతిన్న డ్నిప్రో నగరం

మాస్కో: ఉక్రెయిన్-రష్యా మధ్య మరోసారి భీకరమైన యుద్ధం మొదలైంది. రెండేళ్ల నుంచి యుద్ధం నడుస్తుండగా.. ఈ మధ్య కొద్దిగా నెమ్మదించింది. అయితే తాజాగా మరోసారి రెండు దేశాలు కాలుదువ్వుకుంటున్నాయి. ఇటీవల రష్యాపై అమెరికా రహిత క్షిపణులను ఉక్రెయిన్ ప్రయోగించింది. దీంతో యుద్ధం చల్లబడుతుందని అనుకుంటున్న సమయంలో మళ్లీ ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్.. అణు దస్త్రంపై సంతకం చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా గురువారం ఉక్రెయిన్‌పై అణు రహిత ఖండాంతర బాలిస్టిక్ మిస్సైల్‌ని ప్రయోగించింది. రెండేళ్లలో ఉక్రెయిన్‌పై ఈ క్షిపణి ప్రయోగించడం ఇదే తొలిసారి. రాత్రిపూట ఈ క్షిపణిని ప్రయోగించింది. డ్నిప్రో నగరాన్ని తాకినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఏ రకమైన క్షిపణి ప్రయోగించారో ఇప్పటి వరకు రష్యా స్పష్టంగా ప్రకటన చేయలేదు. కానీ ఉక్రెయిన్ వైమానిక దళం మాత్రం గురువారం టెలిగ్రామ్‌లో రష్యాలోని ఆస్ట్రాఖాన్ ప్రాంతం నుంచి క్షిపణిని ప్రయోగించినట్లు తెలిపింది. ఇలాంటి క్షిపణి ప్రయోగించడం ఇదే తొలిసారి అని పేర్కొంది. ఇప్పటికే రష్యాకు మద్దతుగా ఉత్తర కొరియా దళాలు రంగంలోకి దిగాయి. తాజా యుద్ధం అంతర్జాతీయంగా తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా దాడులతో రష్యా యుద్ధాన్ని తీవ్రతరం చేసినట్లుగా తెలుస్తోంది. డ్నిప్రో నగరానికి భారీ నష్టం జరిగినట్లుగా సమాచారం. ఇదిలా ఉంటే రష్యా దాడులను అమెరికా ముందుగానే పసిగట్టింది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌లో అమెరికా రాయబారి కార్యాలయాన్ని మూసివేశారు. అమెరికాతో పాటు ఇటలీ, స్పెయిన్ సహా పలు దేశాలు ఎంబసీ కార్యాలయాలను మూసివేశారు. రష్యా దాడులకు ఉక్రెయిన్ ఎలా స్పందిస్తుందో చూడాలి. ప్రస్తుతం ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతుగా నిలిచింది. భారీ ఆయుధాలను సరఫరా చేస్తోంది. తాజా యుద్ధం ఎటువైపు దారితీస్తుందోనని ప్రపంచ దేశాలు హడలెత్తిపోతున్నాయి.


# గాల్వన్ వ్యాలీ లాంటి ఘర్షణలను నివారిద్దాం

**భారత్, చైనా రక్షణ మంత్రుల నిర్ణయం**

గాల్వాన్ ః గాల్వాన్ వ్యాలీ లాంటి ఘర్షణలను ఇరు దేశాలు నివారించాలని భారత్, చైనా రక్షణ మంత్రులు స్పష్టం చేశారు. చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో భారత్ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం 11వ ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం సందర్భంగా భేటీ జరిపారు. 2020 నాటి "దురదృష్టకర సరిహద్దు ఘర్షణల" నుండి ఇరు దేశాలు పాఠాలు నేర్చుకోవాలని రాజ్‌నాథ్ సింగ్ బుధవారం సూచించారు. "ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి. పరిరక్షించండి భారత్-చైనా సరిహద్దులో శాంతి, ప్రశాంతత నెలకొనాలి" అని ఆయన చెప్పారు. రష్యాలోని కజాన్‌లో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌ల సమావేశం, ఇటీవలి జరిగిన ఒప్పందాల తర్వాత ఇద్దరు రక్షణ మంత్రుల సమావేశం కావడం గమనార్హం. ప్రపంచంలోని రెండు అతిపెద్ద దేశాలైన భారత్, చైనాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం సానుకూల ప్రభావాలను కలిగి ఉంటాయనే వాస్తవాన్ని భారత రక్షణ మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రెండు దేశాలు పొరుగు దేశాలుగా కొనసాగుతాయని పరిగణనలోకి తీసుకుంటే, "మనం సంఘర్షణ కంటే సహకారంపై దృష్టి పెట్టాలి" అని ఆయన పేర్కొన్నారు. ఉద్రిక్తతను తగ్గించడం ద్వారా ఇరుపక్షాల మధ్య మరింత విశ్వాసాన్ని పెంపొందించడానికి ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. పరస్పర విశ్వాసం, అవగాహనను పునర్నిర్మించడం కోసం రోడ్‌మ్యాప్‌లో కలిసి పనిచేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. దాదాపు ఐదు సంవత్సరాలలో తమ మొదటి నిర్మాణాత్మక ద్వైపాక్షిక చర్చలలో, ప్రధాని మోదీ, జీ జిన్‌పింగ్ కూడా సరిహద్దు నిలిచిపోయిన ప్రత్యేక ప్రతినిధుల సంభాషణ యంత్రాంగాన్ని పునరుద్ధరించాలని సూచించారు. శాంతి, ప్రశాంతత నిర్వహణలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.

# సిక్కోలు విద్యార్థినులకు 'ఉమెన్ ఇన్ ఏవియేషన్' పురస్కారాలు

● ఢిల్లీలో అందజేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి ఉమ్లున్మాంగ్ ఉల్నామ్ ● ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
● బాలికల కలలకు రెక్కలిద్దామని పిలుపు




శ్రీకాకుళం: జిల్లాకు చెందిన ఆరుగురు విద్యార్థినులు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. విమానయాన రంగంలో మహిళలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 18న నిర్వహించిన ఉమెన్ ఇన్ ఏవియేషన్ ఇండియా వ్యాసరచన పోటీలో పాల్గొని, తమ ప్రతిభను నిరూపించుకున్నారు. దాదాపు వివిధ డిగ్రీ కళాశాల లకు చెందిన 150 మంది విద్యార్థినులు హాజరు కాగా, తుది దశకు ఆరుగురిని ఎంపిక చేశారు. వీరంతా ఈనెల 20న రాత్రి శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం చేరుకొని, అక్కడి నుంచి విమానంలో ఢిల్లీకి చేరుకున్నారు. అక్కడి ఏరో సిటీలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వీరందరికీ కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి ఉమ్లున్మాంగ్ ఉల్నామ్, ఉమెన్ ఇన్ ఏవియేషన్ ఇండియా అధ్యక్షురాలు రాధా భాటియా, ఏవియేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ విపిన్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా విమానయాన శాఖ కార్యదర్శి మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 30 మంది విద్యార్థినులు విజేతలుగా నిలవగా.. కేవలం శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే ఆరుగురు ఉండటం అభినందనీయమన్నారు. విమానయాన రంగంలో మహిళలను మరింతగా ప్రోత్సాహించాలనే కేంద్ర మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆకాంక్షలకు ఇదే నిదర్శనమన్నారు.

అవార్డులు పొందిన విద్యార్థినులు వీరే..

యర్రా అఖిల, ఎంపీసీఎస్ 3వ సంవత్సరం(మహిళా డిగ్రీ కళాశాల)
ఆరిక అనిత, బీకాం 2వ సంవత్సరం(శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల)
జె.గంగోత్రి, బీకాం 2వ సంవత్సరం(శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల)
యేల్తూరి జ్యోత్స్న, మ్యాథ్స్ 2వ సంవత్సరం (శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాల)
పి.నాగమణి, బీకాం 2వ సంవత్సరం (శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల)
పి.సుశీల, బీఏ ఇంగ్లీసు 1వ సంవత్సరం (శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల)




## డిసెంబర్ 5న ఛలో ఢిల్లీ

● ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఆదర్స్ ఓబీసీ గ్లాసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఆదర్స్ ఓబీసీ గ్లాసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ 5వ తారీకు ఉదయం 11 గంటలకు జంతర్ మంతర్ లో ధర్నా అనంతరం మధ్యాహ్నం భోజనం కార్యక్రమం తర్వాత సాయంకాలం ఐదు గంటలకు స్పీకర్ హాల్ అన్నెక్స్ కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ న్యూఢిల్లీ లో సమావేశం నిర్వహించే సమావేశానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

కాంగ్రెస్ పార్టీ ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ కార్యాలయంలో, తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగరావు, బీసీ ఫ్రిటరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జనాభా ప్రతిపదన రిజర్వేషన్లు కల్పించాలని, 50% ఉన్న లాక్ ని ఎత్తివేయాలని, దేశవ్యాప్తంగా కులగన్న జరగాలని, బిసి రిజర్వేషన్లు అన్ని రంగాల్లో ప్రైవేట్, పబ్లిక్, ఐటీ, జుడీషియల్, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్లతో ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి బీసీ నాయకులు అన్ని రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు అశోక్ చారి, గౌరవ అధ్యక్షులు తోట సత్యనారాయణ, బిజెపి మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు మనోహర్, సనత్ నగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ఓబిసి నాయకులు తూము సంతోష్, మూసాపేట్ గౌడ సంఘ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ఆరెకటిక అధ్యక్షులు జోరాపురి అశోక్, సూర్యనారాయణ, రాజు ముదిరాజ్, పండిత్ రావు, అవినాష్, టింకు, శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రక్షాళన

# చేసి తీరుతాం



● మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారు ● సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక
● మూసీ ఒక వరం కావాలి.. ● నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి ● ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
● బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపడతాం ● సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ట్విట్టర్‌లో(ఎక్స్)లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. "రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మానవాళిని కాపాడే హిందూ ధర్మం

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

● ఎన్ టీవీ కోటి దీపోత్సవం పాల్గొన్న రాష్ట్రపతి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ● ఘన స్వాగతం పలికిన ఎన్ టివి చైర్మన్ నరేంద్ర చౌదరి దంపతులు, సిఈఓ రాజశేఖర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఓ ప్రముఖ టీవీ ఛానల్ (ఎన్టీవీ) రాష్ట్ర రాజధానిలోని ఎన్టీఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం కార్యక్రమం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అంతకు ముందు బేగంపేట విమానాశ్రయం లో రాష్ట్రపతికి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క లు ఘన స్వాగతం పలికారు. ముందుగా రాజ్ భవన్ కు చేరుకున్న రాష్ట్రపతి కొంతసేపు విశ్రాంతి చేసి తీసుకొని ఏడు గంటల సమయంలో హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గార్డెన్ లో జరుగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి దీపోత్సవం నిర్వహించే ఎన్ టివి చైర్మన్ నరేంద్ర చౌదరి దంపతులు, సీఈఓ రాజశేఖర్, రచన చౌదరి లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దీపం వెలిగించి కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

# టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

● జుబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో కలిసిన టీటీడీ చైర్మన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ నాయుడును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్ సీఎం నివాసంలో కలిశారు. రేవంత్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. శ్రీవారి ప్రసాదాన్ని అందించారు. ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు. తెలంగాణ భక్తుల దర్శనం కోసం తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే లేఖలను టీటీడీ పరిగణనలోకి తీసుకునే అంశంపై చర్చించి ఉంటారని భావిస్తున్నారు. బీఆర్ నాయుడు నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలి శారు. తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇచ్చే లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కేటీఆర్ నిన్న విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాణలోని దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# కుల గణన దేశానికి రోల్ మోడల్

● అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.. భట్టి విక్రమార్క వార్నింగ్
● ఉద్యోగాలు కల్పించేలా చర్యలు
● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశానికి తెలంగాణ మోడల్‌గా కుల గణన నడుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని సైతం ప్రభుత్వం కట్టనుందని స్పష్టం చేశారు. మహిళ సంఘాలతో వెయ్యికి మెగా ఓల్ట్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామని పేర్కొన్నారు. కుల గణనపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కుల గణన అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కొందరు దోపిడీ దారులు కులగణనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎందరు కుట్ర చేసినా కుల గణనను విజయవంతం చేస్తామని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని.. ముఖాముఖీ కార్యక్రమానికి రావడం జరిగిందని అన్నారు. ప్రజావాణితో పాటు.. పార్టీ భావజాలన్ని నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకున్నామని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు గడిల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని ఉద్ఘాటించారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టీ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా..డైట్ చార్జీలు 40శాతం పెంచి అందిస్తున్నామని చెప్పారు..చాలా పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర సాధనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు..ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి.. 50వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. పదేళ్లలో గ్రూప్- 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలి వదిలేశారు.

బీఆర్ఎస్ నేతల కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాల భర్తీ చేస్తున్నాం. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని సైతం ప్రభుత్వం కట్టనుంది. మహిళ సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. 60 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాం.

ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం. కుల గణన చారిత్రాత్మక విజయం. దేశానికి తెలంగాణ మోడల్‌గా కుల గణన నడుస్తుంది. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారు. వనరులు ప్రజలకు సమానంగా పంచాలని కోరుకునే వారు కుల గణనకు మద్దతు తెలపాలి" అని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఆడబిడ్డకో న్యాయం...

# అదానీకో న్యాయమా?

● ఆధారాలు లేకపోయినా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేశారన్న కవిత
● అదానీపై ఆధారాలు ఉన్నప్పటికీ అరెస్ట్ చేయడం లేదని ఆగ్రహం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అదానీకో న్యాయమా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అఖండ భారతంలో వేర్వేరు న్యాయాలు ఏమిటని ఆమె అభిప్రాయపడ్డారు. అదానీపై అమెరికాలో లంచం ఇవ్వజూపినట్లుగా కేసు నమోదు కావడంతో ఆమె స్పందించారు. ఆధారాలు లేకపోయినప్పటికీ ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ అన్నారు. కానీ ఆధారాలు ఉన్నప్పటికీ అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని నరేంద్రమోదీ అదానీ వైపే ఉంటారా? అని నిలదీశారు. అఖండ భారతంలో సెలెక్టివ్ న్యాయం అందిస్తున్నారని, రాజకీయ ప్రత్యర్థులను సాక్ష్యాలు లేకుండానే అరెస్ట్ చేసి నెలల తరబడి జైల్లో ఉంచుతున్నారని, కానీ అదానీపై పదేపదే ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకోవడం లేదని ఇంగ్లీష్‌లోనూ ఆమె ట్వీట్ చేశారు. అదానీపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ఆపుతోంది ఎవరు? అని ప్రశ్నించారు. కవిత చాలా రోజుల తర్వాత ఎక్స్ వేదికగా స్పందించారు. జైలు నుంచి బయటకు వచ్చాక ఆమె ఆగస్ట్ 29న సత్యమేవ జయతే అని ట్వీట్ చేశారు. ఆ తర్వాత తన తండ్రి కేసీఆర్‌ను కలిసిన ఫొటోను ట్వీట్ చేశారు. ఆ తర్వాత ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేయడం ఇదే మొదటిసారి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న కవిత కొన్ని నెలలు తీహార్ జైల్లో ఉన్నారు.



# ప్రజల ఆరోగ్యం, విద్య ప్రభుత్వం బాధ్యత

● జిల్లాలోనే 90 శాతం మందికి వైద్యమందించడమే లక్ష్యం ● విద్య, వైద్యానికి జిల్లాకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తాం
● ఉత్తర తెలంగాణకే తలమానికం మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ● రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మంచిర్యాల నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్ : ఉన్నత వైద్యం కోసం హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లకుండా 90 శాతం మందికి జిల్లాలోనే కార్పొరేటు స్థాయి ఉచిత వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో గురువారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగిని పరిక్షించడమే బాధ్యతగా భావించి వైద్యం అందించేల వైద్యులను, సిబ్బందిని నియమిస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరు పడకల నుంచి 30 పడకలకు అప్ గ్రేడ్ చేసి వసతులు కల్పిస్తామన్నారు. 29 సబ్ సెంటర్లు అవసరమని గుర్తించామని, పీహెచ్సీలను సీహెచ్సీలుగా అప్గ్రేడ్ చేస్తామన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట పీహెచ్సీ, చెన్నూర్ నియోజక వర్గంలోని అంగ్రాజుపల్లి పీహెచ్సీలలో 24 గంటల వైద్య సేవలందించేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. జిల్లాలో 35 మందికి ఆశాలు, పీహెచ్సీ, సబ్ సెంటర్లు, నర్సింగ్ సిబ్బంది, డాక్టర్లు అవసరముందని, త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఏడు వేల మంది వైద్య సిబ్బందిని నియమించామన్నారు. మూడు వేల జనాభ ఉన్న గిరిజన ప్రాంతాలలో, ఐదు వేల జనాభా ఉన్న పట్టణ ప్రాంతాలలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అత్యవసర సేవలు వేగంగా అందేందుకు గిరిజన ప్రాంతాల్లో రెండు, మండలానికి ఒకటి చొప్పున అంబులెన్సులను ఏర్పాటు చేసి అత్యవసర వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి 30 కిలో మీటర్లకు ఒక ట్రామా కేంద్రం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించామన్నారు.

జిల్లాలో ఉన్న డయాలసిస్ కేంద్రంలో పది బెడ్ల నుంచి 30 బెడ్లకు అప్గ్రేడ్ చేస్తామన్నారు. ఉత్తర తెలంగాణకు నాలుగు క్యాన్సర్ కేంద్రాలు మంజూరయ్యాయని, మంచిర్యాలలో ఒక కేంద్రం వమందూరు అలాగే వ్యామీల్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య సిబ్బందిని పెంచి పేద వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం అన్నారు. ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత వార్నింగ్..

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కెసిఆర్ ఇంట్లో పనోడు
● ఇష్టానుసారంగా మాట్లాడితే సహించం ● కాంగ్రెస్ నేత చిరుమర్తి రాజు హెచ్చరిక



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎమ్మెల్యే గాంధీపై ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిరుమర్తి రాజు బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గాంధీపై బీఆర్ఎస్ మేడ్చజ్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేసిన వాఖ్యలను విలేకరుల సమావేశంలో ఆయన ఖండించారు. గత పదేళ్లుగా రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, ఆ పార్టీ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని, కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌస్ కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారం ఇచ్చారని, తాము వారి కోసం మాత్రమే పనిచేస్తామన్నారు. అధికారం పోయిందనే అక్కసుతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. గత పదేళ్లుగా శంభీపూర్ రాజు చేసిన సెటిల్మెంట్లు, కబ్జాలు అన్ని బయటికి తీసే రోజు దగ్గరలోనే ఉందని చిరుమర్తి రాజు హెచ్చరించారు.

## నేను కూడా రాజీనామా చేసి వెళ్ళాలనుకున్నా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శిక్షణ పొందిన వారు అకుంఠిత దీక్షతో పని చేయాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో నేను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం" అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంఠిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు. అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. "నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి" అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు.

## క్లినాక్సి సొల్యూషన్స్‌కు అంతర్జాతీయ గుర్తింపు

● పారదర్శకంగా వ్యవహరించినందుకే అవార్డు
● క్లినాక్సి సొల్యూషన్స్ అధినేత వేమవరపు సతీష్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:క్లినాక్సి సొల్యూషన్స్‌కు అమెరికన్ అక్రిడిటేషన్ అసోసియేషన్ సంస్థచే గుర్తింపు లభించింది. క్లినికల్ రీసెర్చ్, ఫార్మాకో విజిలెన్స్, మెడికల్ రైటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ ఇన్ఫర్మాటిక్స్, పబ్లిక్ హెల్త్ కోర్సులలో నిబద్ధతతో అత్యుత్తమ బోధనలకు గాను అంతర్జాతీయ గుర్తింపు లభించింది. క్లినాక్షి సొల్యూషన్స్ అధినేత వేమవరపు సతీష్ కుమార్ అవార్డు అందుకున్నారు. దానికి సంబంధించిన సర్టిఫికెట్‌ను సౌత్ కొరియాలో జరిగిన ఫాపా సదస్సులో ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ టీవీ నారాయణ, ఫాపా అధ్యక్షురాలు డాక్టర్ యలాండా చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా క్లీనాక్సి సొల్యూషన్స్ అధినేత సతీష్ వేమవరపు మాట్లాడుతూ భారతదేశంలోని మొట్టమొదటి క్లినికల్ పరిశోధన సంస్థ శిక్షణ విభాగంలో ఈ గుర్తింపు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. తమ సంస్థ శిక్షణ విభాగంలో నిష్ణాతులైన మేధావులతో శిక్షణ ఇవ్వడం వల్లనే పారదర్శకంగా వ్యవహరించడంతోనే తమ క్లినాక్సి సొల్యూషన్ సంస్థ కు అమెరికన్ అక్రిడిటేషన్ అసోసియేషన్ సంస్థ గుర్తింపునిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. తమ క్లినాక్సి సొల్యూషన్ సంస్థ ఇస్తున్న శిక్షణ సర్టిఫికెట్ ప్రపంచంలోని ఏ దేశంలోనైనా గుర్తింపు ఉంటుందన్నారు. భవిష్యత్తులో సైతం తమ సంస్థ ఆదర్శంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## కుల గణనలో ఎంబీసీ సంచారజాతులకు ప్రాధాన్యత కల్పించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న కులదనలలో ఎంబీసీ సంచార జాతులకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ నిర్మాణ సంచార జాతుల సంఘం నేతలు బీసీ కులగనన డెడికేషన్ కమిషన్ కు వినోద్ పత్రం పంపించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన (ఎంబీసీ) నిర్మాణ సంచార జాతి వృత్తి కులాల సంచార జాతులు దాదాపుగా 38 శాతం ఉన్నాయి ఇట్టి విషయం2017 రెండో నెల 19 తారీకు 6: గంటలు ఎంబీసీల కోసమే కేటాయించి క్షుణ్ణంగా చర్చించి ఆనాడు ఎంబీసీ కార్పొరేషన్ ఆర్థిక వనరుల కోసం తక్షణం ఏర్పాటు చేయడం జరిగింది గతంలో ముఖ్యమంత్రితో చర్చించినప్పుడు వారు స్వయంగా 38% ఎంబీసీలు ఉన్నారని అన్నారు. శాస్త్రీయంగా ఇప్పటివరకు ఎంబీసీలను సంచార జాతులను బీసీ కమిషన్ గుర్తించలేకపోయింది, తమిళనాడు రాష్ట్రంలో అక్కడ బీసీ ఎంబీసీలుగా ఆ ప్రభుత్వాలు గుర్తించి అన్నిట్లో తగు ప్రాధాన్యతను ఇస్తుంది అదేవి ధంగా మన తెలం గాణ రాష్ట్రంలో సంచారం చేస్తూ జీవనం సాధించే కొన్ని కులాలు నిర్మాణ సంచార జాతిగా బతుకుతున్న కొన్ని కులాలు రహదారులపై మరియు పండుగలలో ఇల్లు తిరుగుతూ జీవం కొనసాగిస్తున్న కొన్ని కులాలు ప్రధానంగా బీసీల్లో ఉన్న 38 శాతం జనాభా గలిగిన అత్యంత వెనుకబడిన తరగతులు విద్య కు ఉద్యోగానికి రాజకీయపరంగా ఆర్థికవరంగా సామాజికపరంగా అత్యంత వెనుకబడి ఉన్న ఎంబీసీ సంచార జాతుల అష్ట కష్టాలను వారికి ఉన్న ఇబ్బందులను ఇప్పటికైనా పరిగణనలోకి తీసుకుని ఏ బి సి డి లో ఉన్న దాదాపు 38% కులాలను అత్యంత వెనుకబడిన వారిని ఎంబీసీ సంచార జాతులుగా గుర్తించాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ కు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బంగారు నరసింహ సాగర్, రాష్ట్ర అధ్యక్షులు జాతీయ ఎంబీసీ డీఎన్టి సంక్షేమ సంఘం ఎత్తరి అనంతయ్య, ఉపాధ్యక్షులు ఎం కృష్ణ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతపై కేసు నమోదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: క్షాంగ్రెస్ ప్రభుత్వం భూకబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుంది. భూములను ఆక్రమించిన వారిపై రేవంత్ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఫిర్యాదు దారుల నుంచి వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టింది. బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. భూ కబ్జా వివాదంలో శంకర్ నాయక్ ఇరుక్కున్నారు. ఆయనపై హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఇవాళ గురువారం కేసు నమోదైంది. నగరంలోని హంటర్ రోడ్డు వినాయక నగర్ రోడ్డు1 దుర్గాదేవి కాలనీలో 500 గజాల స్థలాన్ని ఆక్రమణకు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. స్థల యజమానులకు చెందిన కంటైనర్‌తో పాటు గృహపకరణ వస్తువులను దొంగలించిన విషయంలో శంకర్ నాయక్‌పై పలు సెక్షన్‌లలో కేసు నమోదైంది. బాధితులపై దాడి చేసి, సెల్ ఫోన్లు లాక్కున్నారని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌పై ఆరోపణలు వచ్చాయి. వీటిపై పోలీసులు దృష్టి సారించారు. బాధితులు వరుసగా ఫిర్యాదు చేస్తుండటంతో పోలీసులు సీరియస్‌గా విచారణ చేపట్టారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను బాధితులు వేడుకుంటున్నారు. కాగా గతంలో శంకర్ నాయక్‌పై2017లో మహబూబాబాద్‌లో కేసు నమోదైంది. అప్పటి కలెక్టర్ ప్రీతిమీనాతో అనుచితంగా ప్రవర్తించారన్న కేసును కోర్టు కొట్టివేసింది. శంకర్‌నాయక్‌పై అభియోగాలు రుజువు కాకపోవడంతో ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు వీగిపోయింది.



# విశ్వానికి ఆదర్శంగా మన విదేశాంగ విధానం

## ప్రపంచ వ్యాప్తంగా ఫలిస్తున్న మోడీ వ్యూహాలు
## ఏ వేదికపై నుంచైనా భారత్ విధానాలు సుస్పష్టం
## కీలక భూమిక పోషిస్తున్న విదేశాంగ మంత్రి జై శంకర్

**విదేశాంగ విధానం అంటే సాధారణ ప్రజలకు సంబంధం లేదనే భావన చాలా మందిలో ఉంటుంది. కాని మోదీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్ల కాలంలో ఆ భావన తొలగిపోయింది. విదేశాంగ విధానపరంగా మోదీ సర్కారు తీసుకున్న చొరవలు అంతర్జాతీయంగా భారత్ స్థాయిని పెంచడంతో పాటు భద్రత, ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేశాయనే చెప్పాలి.. ముఖ్యంగా మోదీ సర్కారు అనుసరిస్తున్న విదేశాంగ విధానం - ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతి మార్మోగేలా చేస్తోంది. మోదీ సర్కారు ప్రస్థానంలో దానికి సంబంధించిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. అది జీ20 అయినా.. కాప్ 19, జీ7 ఇలా ఏ వేదికైనా భారత్ విధానాలను స్పష్టంచేయడంతోపాటు.. అనేక విషయాలపై ప్రధాని మోదీ క్లారిటీ ఇస్తారు.. అందుకే.. ప్రపంచ దేశాల్లో భారత్ క్రేజ్ విపరీతంగా పెరిగిందని చెప్పవచ్చు.మరిన్ని వివరాలలోకి వెళితే....**

రాష్ట్రానికి, దేశానికి అత్యున్నత రాజ్యాంగ పదవుల్ని నిర్వహించిన మోదీ పాలన తనకంటూ ఓ ప్రత్యేకతను, గుర్తింపును పొందారు.. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తన మార్క్ ను పదిలంగా ఉండిపోయేలా చేశారు.. వేదిక ఏదైనా సరే తన వాగ్దాటితో అందరినీ ఆకట్టుకుంటారు.. భారత్ లక్ష్యాలను సాధించడం కోసం ఎల్లప్పుడూ స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతారు.. అది దౌత్యం అయినా.. వార్నింగ్ అయినా.. ఆయన స్టైలే వేరు.. మూడో సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నరేంద్రమోదీ.. ప్రపంచంలోనే కీలక నేతల్లో ఆయన ఒకరిగా నిలిచిపోయారు.. అంతేకాకుండా.. మోదీ వాయిస్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తోంది.. అంతేకాకుండా.. పలు దేశాలు సైతం తమ దేశంలో పర్యటించాలని ఆహ్వానాలు అందుకున్న కీలక నేతల్లో మోదీ ఒకరు.. భారత్ వాయిస్ ను గ్లోబల్ చేసిన ఘనత మోదీకే దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు.. అయితే.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి విదేశాల్లో అత్యధిక ప్రసంగాలు చేసిన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మరో ఘనతను సాధించారు..

### ఉదాహరణలెన్నో

మోడీ విదేశాంగ విధానం మంచి ఫలితాలు ఇస్తోందనేందుకు ఉదాహరణలు చాలానే ఉన్నాయి. అంతెందు టెహ్రాన్ స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్ నౌకలోని ఐదుగురు భారతీయ నావికులను విడుదల చేసినట్లు ఇరాన్లోని భారత రాయబార కార్యాలయం తెలిపిందంటే అదే కారణంగా చెప్పక తప్పవదు. ఇజ్రాయెల్కు చెందిన కార్గో షిప్పు ఏప్రిల్ 13న ఇరాన్ స్వాధీనం చేసుకుంది. అందులో 17 మంది భారతీయ పౌరులు ఉన్నారు. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నేవీ హోర్ముజ్ జలసంధి సమీపంలో కంటైనర్ షిప్పు స్వాధీనం చేసుకుంది. ఎంఎస్సీ మేషం చివరిసారిగా ఏప్రిల్ 12న దుబాయ్ తీరంలో హోర్ముజ్ జలసంధి వైపు వెళ్లింది. వారు ఇప్పుడు ఇరాన్ నుండి వెళ్లిపోయారు. వారిని విడుదల చేసిన ఇరాన్ అధికారులకు భారత రాయబార కార్యాలయం కృతజ్ఞతలు తెలిపింది. ఎంఎస్సీ ఏరీస్లో ఉన్న ఐదుగురు భారతీయ నావికులు ఈ సాయంత్రం విడుదలై ఇరాన్ నుండి బయలుదేరారు. బందర్ అబ్బాస్లోని ఎంబసీ, ఇండియన్ కాన్సులేట్తో సన్నిహితంగా సమన్వయం చేసుకున్నందుకు ఇరాన్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కూడా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.



### విదేశాంగ మంత్రి గా జై శంకర్ కీలకం

భారత మాజీ రాయబారి కె.సుబ్రహ్మణ్యం ను దౌత్యరంగంలో భీష్మ పితామహుడిగా చాలామంది పేర్కొంటారు. సుబ్రహ్మణ్యాన్ని అనేక ప్రభుత్వాలు పద్మ అవార్డులకు ఎంపిక చేశాయి. కానీ ఆయన వాటిని ఎప్పుడూ తీసుకోలేదు. బ్యూరోక్రాట్లు, జర్నలిస్టులు ప్రభుత్వం నుంచి ఇలాంటి గౌరవం తీసుకోవడం మానుకోవాలని ఆయన అనేవారు. కానీ మార్చి 2019లో, ఆయన కుమారుడు, ప్రస్తుత భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ బ్యూరోక్రాట్గా ఉన్నసమయంలోనే పద్మశ్రీ ని అందుకున్నారు.మోదీ కేబినెట్లోని ఎస్.జైశంకర్ కు ఉన్న కుటుంబ నేపథ్యం ఏ మంత్రికీ లేదు. జైశంకర్ ప్రసిద్ధ పండిత కుటుంబానికి చెందినవారు. ఆయన తండ్రి కె.సుబ్రహ్మణ్యం దేశంలో ప్రసిద్ధి చెందిన దౌత్యవేత్త. ఆయన 1951 ఐఏఎస్ బ్యాచ్ టాపర్. ఆయన్ను చాలామంది కె.ఎస్ అని, సుబ్బు అని పిలుస్తుంటారు.సుబ్రమణ్యం భారత అణు విధానానికి రూపశిల్పిగా కూడా పరిగణిస్తారు.'భారత్ మొదట అణ్వాయుధాలను ఉపయోగించదు' అనే సూత్రాన్ని అందించింది కూడా సుబ్రహ్మణ్యమే.

సుబ్రహ్మణ్యం హోమీ భాభాతో కూడా పనిచేశారు. ఆయనను భారత దౌత్య రంగానికి గురువు అని కూడా పిలుస్తారు. 1962 నుండి 1966 వరకు భారతదేశ రక్షణ మంత్రి వై.బి.చవాన్, కె.ఎస్.ను బాగా నమ్మేవారు. చైనా (1962), పాకిస్తాన్ (1965) భారతదేశం పై దాడి చేసిన కాలం ఇదే. కార్గిల్ యుద్ధాన్ని సమీక్షించే కమిటీకి అటల్ బిహారీ వాజ్పేయి కె.ఎస్.ను చైర్మన్ను చేశారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఎన్నికైనప్పుడు ఎస్.జైశంకర్ అమెరికాలో భారత రాయబారిగా ఉన్నారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా 2015లో భారతదేశాన్ని సందర్శించారు. ఇందులో కూడా ఎస్.జైశంకర్ పాత్ర ప్రముఖమైందిగా చెబుతారు.

'ప్రధాన మంత్రిగా తొలి అమెరికా పర్యటన సందర్భంలో జైశంకర్ పాత్ర పోషించారు.

న్యూయార్క్లోని మాడిసన్ స్క్వేర్లో ప్రధాని మోదీకి వేలాది మంది భారతీయ-అమెరికన్లు ఘనస్వాగతం పలికారు. మోదీ స్పీచ్ వినేందుకు వచ్చిన వారితో స్టేడియం కిక్కిరిసిపోయింది. ఈ పర్యటన చాలా విజయవంతమైంది. ఆ ఘనత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కు దక్కింది.

ఇది కాకుండా చైనా, రష్యాలు భారతదేశానికి చాలా ముఖ్యమైన దేశాలు. జైశంకర్ ఈ రెండు దేశాల్లోనూ భారత రాయబారిగా పని చేశారు. ఈ అనుభవం కూడా ప్రధాని మోదీని ఆకర్షించిందని చెబుతారు. ఈ క్రమంలోనే మోదీ రెండవసారి ప్రధాని అయ్యాక, ఎస్.జైశంకర్ విదేశాంగ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడే ఆయనకు ఈ బాధ్యతలు అప్పజెప్పినట్లు అందరికీ తెలిసింది. యుక్రెయిన్ పై రష్యా దాడి తర్వాత విదేశాంగ మంత్రిగా జైశంకర్ వైఖరిపై సర్వత్రా చర్చ జరుగుతోంది

సెప్టెంబర్ 2020లో జైశంకర్ పుస్తకం 'ది ఇండియా వే' వచ్చింది. మూడు అంశాలు భారత విదేశాంగ విధానాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేశాయని జై శంకర్ ఈ పుస్తకంలో పేర్కొన్నారు. మొదటిది దేశ విభజన. జైశంకర్ పుస్తకం ప్రకారం, విభజన కారణంగా భారతదేశం పరిమాణం తగ్గింది. చైనా ప్రాముఖ్యత మునుపటి కంటే పెరిగింది.రెండవది ఆర్థిక సంస్కరణలు. 1991 ఆర్థిక సంస్కరణలు ఆలస్యమయ్యాయి. ఇవి ఇంకా ముందే జరగాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. అలా జరిగినట్లయితే భారతదేశం సంపన్న దేశంగా అవతరించేదని జైశంకర్ రాశారు. మూడోది అణ్వాయుధాలు. అణ్వాయుధ విధానం ఎంపికలో భారత్ జాప్యం చేయడం ప్రతికూల అంశమని ఆయన పేర్కొన్నారు.

– విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో




## రికార్డులు సృష్టిస్తున్న మోడీ

తన గయానా పర్యటన సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోదీ నవంబర్ 21న గయానీస్ పార్లమెంట్లో ప్రత్యేక సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.. ఇది తన ప్రపంచ దౌత్య రంగంలో మరో ముఖ్యమైన ఘట్టాన్ని సూచిస్తుంది.

విదేశీ దేశాల పార్లమెంటులలో భారత ప్రజల తరపున ప్రధాని మోదీ ప్రసంగించడం ఇది 14వ సందర్భం.. విదేశీ పార్లమెంటులను ఉద్దేశించి అత్యధిక ప్రసంగాలు చేసిన భారత ప్రధానిగా నరేంద్రమోదీ మరో చరిత్రను లిఖించారు.

విదేశీ పార్లమెంటులను ఉద్దేశించి ఆయన చేసిన 14 ప్రసంగాలు మన్మోహన్ సింగ్ చేసిన ప్రసంగాల సంఖ్య కంటే రెట్టింపు.. మన్మోహన్ సింగ్ 7 ప్రసంగాలు మాత్రమే చేశారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు విదేశీ చట్టసభల్లో ప్రసంగించగా, జవహర్లాల్ నెహ్రూ మూడుసార్లు ప్రసంగించారు. రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్పేయి ఇలా రెండు ప్రసంగాలు చేయగా, మొరార్జీ దేశాయ్, పివి నర్సింహారావు వంటి వారు ఒక్కసారి మాత్రమే ప్రసంగించారు.



2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. సంవత్సరాలుగా, ప్రధాని మోదీ అమెరికా నుంచి యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఆసియా వరకు ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత సభలలో ప్రసంగాలు చేశారు. ఖండాంతరాలు దాటిన అతని ప్రసంగాలు.. ప్రపంచ వేదికపై భారతదేశ గుర్తింపు పెరుగుతుందనడానికి నిదర్శనం..

యుఎస్ కాంగ్రెస్ ఉమ్మడి సెషన్లో ప్రధానమంత్రి రెండుసార్లు ప్రసంగించారు – 2016లో, ఆపై మళ్లీ 2023లో ప్రసంగించారు.

2014లో, ఆస్ట్రేలియా – ఫిజీ పార్లమెంటులను ఉద్దేశించి ప్రసంగించారు.

2015లో బ్రిటన్ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

ఆఫ్రికాలో, 2015లో మారిషస్ జాతీయ అసెంబ్లీని, 2018లో ఉగాండా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించారు.

ఆసియాలో, 2014లో భూటాన్ పార్లమెంట్, నేపాల్ రాజ్యాంగ సభ, 2015లో శ్రీలంక, మంగోలియా, ఆఫ్ఘనిస్తాన్ పార్లమెంట్లు, 2019లో మాల్దీవుల పార్లమెంటు సంయుక్త సెషన్లో ప్రధాని మోదీ ప్రసంగించారు.

తాజాగా.. ప్రధాని మోదీ.. గయానాలో పర్యటించడంతోపాటు.. అక్కడి పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. 1968 తర్వాత భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి..



# అదరగొట్టిన ఆశిష్ నర్వాల్.. ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచిన తెలుగు టైటాన్స్

ప్రో కబడ్డీ ప్రీమియర్ లీగ్(పీకేఎల్) 11వ సీజన్‌లో తెలుగు టైటాన్స్ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. నోయిడా వేదికగా బుధవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 31-29 తేడాతో యు ముంబాను ఓడించింది. ఆశిష్ నర్వాల్ 8 పాయింట్లతో తెలుగు టైటాన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. సాగర్, అజిత్ పవార్, మంజీత్ నాలుగేసి పాయింట్లతో సత్తా చాటారు. యు ముంబా తరపున మంజీత్ 7 పాయింట్స్‌తో మెరుగైన ప్రదర్శన చేశాడు. ఆరంభం నుంచి ఇరు జట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి. దాంతో ఫస్టాఫ్ ముగిసే సమయానికి ఇరు జట్లు 12-12తో సమంగా నిలిచాయి. సెకండాఫ్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన తెలుగు టైటాన్స్ చివరివరకు ఆధిక్యాన్ని కాపాడుకొని విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు 48 సార్లు రైడింగ్‌కు వెళ్లగా తెలుగు టైటాన్స్ 12, యూ ముంబా 16 సార్లు సక్సెస్ అయ్యాయి.

ట్యాక్లింగ్‌లో తెలుగు టైటాన్స్ 26 ప్రయత్నాల్లో 12 సార్లు సఫలమైంది. రెండు సార్లు సూపర్ ట్యాకిల్స్‌తో సత్తా చాటింది. మరోవైపు యూ ముంబా 19 ప్రయత్నాల్లో 9 సార్లు మాత్రమే సక్సెస్ సాధించింది. ఒకసారి సూపర్ ట్యాక్లింగ్ చేసింది. తెలుగు టైటాన్స్‌కు ఇది ఏడో విజయం. ప్రస్తుతం పాయింట్స్ టేబుల్‌లో తెలుగు టైటాన్స్ ఐదో స్థానంలో కొనసాగుతోంది.

**గుజరాత్-ఢిల్లీ మ్యాచ్ టై :** అంతకుముందు గుజరాత్ జెయింట్స్ వర్సెస్ దబంగ్ ఢిల్లీ మధ్య జరిగిన మ్యాచ్ 39-39తో టైగా ముగిసింది. దబాంగ్ ఢిల్లీ తరపున కెప్టెన్ అషు మాలిక్ 11 పాయింట్స్‌తో సత్తా చాటగా.. నవీన్ కుమార్ 9 పాయింట్స్‌తో రాణించాడు.






# హాకీ ఛాంపియన్‌గా భారత్

మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ విజేతగా నిలిచింది. బుధవారం జరిగిన మెగా ఫైనల్లో భారత్ 1-0తో పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ మెడలిస్ట్ అయిన చైనాను ఓడించింది. భారత యువ స్ట్రైకర్ దీపిక్ సూపర్ గోల్‌తో భారత్‌కు విజయాన్నందించింది. 31వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను సద్వినియోగం చేసుకున్న దీపిక్.. భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. రివర్స్ హిట్ సాయంతో బంతిని గోల్ పోస్ట్‌లోకి తరలించింది. ఈ టోర్నీలో దీపిక మొత్తం 11 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరోవైపు స్కోర్ సమం చేయడానికి చైనా ఎంత ప్రయత్నించినా.. భారత్ రక్షణ శ్రేణిని ఛేదించలేకపోయింది. ఇక ఈ మ్యాచ్‌లో భారత్‌కు మొత్తం ఆరు పెనాల్టీ కార్నర్‌లు లభించగా ఒక్కదాన్ని మాత్రమే సద్వినియోగం చేసుకోగలిగింది. మరోవైపు చైనాకు రెండు పెనాల్టీ కార్నర్‌లు మాత్రమే లభించాయి. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకున్న భారత ఆటగాళ్లు పదేపదే డ్రాగన్ కంట్రీ గోల్ పోస్ట్‌పై దాడులు చేశారు. దాంతో చైనా ఆటగాళ్లు తప్పిదాలు చేయాల్సి వచ్చింది. అవి భారత్‌కు అవకాశంగా మారాయి. లీగ్ దశలో భారత్ 3-0తో చైనాను ఓడించింది. ఫైనల్లోనూ అదే ప్రదర్శనను పునరావృతం చేసి మట్టికరిపించింది. భారత మహిళల జట్టుకు ఇది మూడో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ. గతంలో 2016, 2023 టైటిళ్లను భారత మహిళల హాకీ టీమ్ గెలుచుకుంది. దాంతో ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా సౌత్ కొరియా సరసన నిలిచింది. సౌత్ కొరియా కూడా మూడు టైటిళ్లు సాధించింది. మరోవైపు చైనా మూడో సారి రన్నరప్‌గా నిలిచింది. జపాన్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. కాంస్య పోరులో జపాన్ 4-1తో మలేసియాను ఓడించింది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టైటిల్ గెలిచిన భారత జట్టుకు బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తలో రూ. 10 లక్షల నజరానా ప్రకటించారు. సహాయ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు అందజేస్తామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మాయి సాధించిన ఈ విజయం దేశానికి గర్వకారణమని నితీశ్ కొనియాడాడు.



## భారత ఆటగాళ్లలో ఒక్కరికి కూడా
# ఆసీస్ జట్టుకు ఎంపికయ్యే అర్హత లేదు



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుత భారత జట్టులో ఒక్కరికి కూడా ఆసీస్ టీమ్‌లోకి ఎంపికయ్యే అర్హత లేదని చెప్పాడు. ఈ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ప్యాట్ కమిన్స్‌పై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నుంచి పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి తెరలేవనుంది. ఈ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా అధికారిక బ్రాడ్ కాస్టర్స్ మాజీ క్రికెటర్లతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇప్పటికే మాజీ క్రికెటర్ల తమ మాటల తూటాలతో ఈ సిరీస్‌పై భారీ హైప్‌ను క్రియేట్ చేశారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఉద్దేశించి తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా అధికారిక వెబ్‌సైట్ నిర్వహించిన చిట్ చాట్‌లో ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు నాథన్ లయన్, మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ పాల్గొన్నారు. ఈ చిట్‌చాట్‌లో ప్రస్తుత భారత జట్టులో నుంచి ఆస్ట్రేలియా జట్టుకు అవసరమయ్యే ఒక్క ఆటగాడు ఎవరో చెప్పాలని ఈ నలుగుర్ని ప్రశ్నించగా.. ఆసక్తికర సమాధానం చెప్పారు. ముందుగా కమిన్స్.. ఒక్కరు కూడా లేరని తెలిపాడు. ఆసీస్ జట్టుకు ఎంపికయ్యే సామర్థ్యం భారత ఆటగాళ్లకు లేదని పరోక్షంగా పేర్కొన్నాడు. నాథన్ లయన్ విరాట్ కోహ్లీని ఎంచుకోగా.. మిచెల్ మార్ష్.. రిషభ్ పంత్, ట్రావిస్ హెడ్.. రోహిత్ శర్మలను ఎంచుకున్నారు. 'నేను టాపార్డర్ బ్యాటర్‌గా రోహిత్ శర్మను తీసుకుంటా. అతని బ్యాటింగ్ చాలా దూకుడుగా ఉంటుంది. మీరంతా విరాట్ పేరు చెబుతారని ఊహించి ఉండొచ్చు. అందుకే నేను మరో దారిలో రోహిత్ శర్మ పేరును ఎంచుకున్నా.'అని ట్రావిస్ హెడ్ బదులిచ్చాడు. 'విరాట్ కోహ్లీ బ్యాటింగ్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ గురించి మాట్లాడేవాడు. 2014లో మాపై అతని యుద్ధం మొదలైంది. అడిలైడ్ వేదికగా జరిగిన నాటి మ్యాచ్‌లో విరాట్ రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకాలు నమోదు చేశాడు. నా బౌలింగ్‌ను సునాయసంగా ఆడాడు. నాన్‌స్ట్రైకర్ వైపు వచ్చి నాతో ఫెదరర్ అని అరిచేవాడు. అతను తరుచూ ఫెదరర్ అని గట్టిగా అరిచేవాడు. ఎందుకు ఇలా చేస్తున్నాడని అనుకునేవాడిని. కోహ్లీని ఆస్ట్రేలియా జట్టులోకి తీసుకుంటే స్మిత్, మార్నస్, విరాట్ కోహ్లీతో టాపార్డర్ పటిష్టం అవుతుంది.'అని నాథన్ లయన్ చెప్పుకొచ్చాడు.

# తొలి టెస్ట్‌కు వర్షం అడ్డంకి



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి టీమిండియా సిద్ధమైంది. మరికొన్ని గంటల్లో పెర్త్ వేదికగా ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఇప్పటికే ఇరు జట్లు తమ సన్నాహకాలను పూర్తి చేసుకొని మైదానంలోకి బరిలోకి దిగేందుకు ఆసక్తిగా ఉన్నాయి. ఈ మ్యాచ్ ముందు ఇరు జట్ల కెప్టెన్లు తమ ప్రిపరేషన్స్‌పై ధీమా వ్యక్తం చేశారు. మెరుగైన ప్రదర్శన చేస్తామని చెప్పారు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియాకు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలవడం చాలా ముఖ్యం. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే టీమిండియా సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో వైట్‌వాష్ అవ్వడం ఇదే తొలిసారి. ఈ ఘోర పరాజయం నేపథ్యంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ టీమిండియా ఇజ్జత్‌కు సవాల్‌గా మారింది. అంతేకాకుండా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్ దక్కించుకోవాలంటే ఈ సిరీస్‌ను టీమిండియా 4-0తో గెలుచుకోవాలి.

**కుర్రాళ్లతో టీమిండియా....**

మరోవైపు గత రెండు పర్యటనల్లో ఆసీస్ గడ్డపై టీమిండియా విజయం సాధించింది. గత నాలుగు పర్యాయాలు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియానే విజేతగా నిలుస్తోంది. ఈ క్రమంలోనే ఘోర పరాజయంతో ఢీలా పడిన భారత్‌ను ఓడించి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కైవసం చేసుకోవాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు భారత జట్టులోని చాలా మందికి ఆసీస్ పర్యటన ఇదే తొలిసారి. సర్ఫరాజ్ ఖాన్, దేవదత్ పడిక్కల్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ ఇప్పటి వరకు ఆసీస్ తరహా పేస్ పిచ్‌లపై ఆడలేదు.

**వర్షం ముప్పు....**

ఇక పెర్త్ వేదికగా ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. టాస్ సమయంలో అంతరాయం కలిగించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ప్రస్తుతం పెర్త్‌లో అన్‌సీజనల్ వర్షాలు పడుతున్నాయి. శుక్రవారం 25 శాతం వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వర్ష ప్రభావం కాసేపే కొనసాగనుంది.

అది కూడా తొలి రోజు మాత్రమే. చివరి నాలుగు రోజులు ఎలాంటి వర్షం లేదు. కాకపోతే వర్షం కారణంగా పిచ్ సహజ స్వభావం కోల్పోయే అవకాశం ఉంది. మాములుగా పిచ్‌పై పగుళ్లు ఏర్పడి మూడు, నాలుగో రోజు బౌలర్లకు అనుకూలంగా ఉండేది. కానీ చల్లని వాతావరణ పరిస్థితుల కారణంగా పిచ్‌లో ఎలాంటి మార్పులు ఉండే అవకాశం లేదు. దాంతో పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండనుంది. ఆరంభంలో కాస్త ఓపికగా ఆడితే.. బ్యాటర్లు పండుగ చేసుకోవచ్చు.

## సంజయ్ మంజ్రేకర్
# అతి తెలివిని దాచుకోవాలి
**● మహమ్మద్ షమీ ఫైర్!**



టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్‌పై స్టార్ పేసర్ మహమ్మద్ షమీ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతి తెలివిని దాచుకోవాలని మండిపడ్డాడు. సంజయ్ మంజ్రేకర్ బాబాజీ అవతారమెత్తాడని, జాతకాలు కావాలంటే అతన్ని కలవాలని జనాలకు తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సెటైర్లు పేల్చాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో మహమ్మద్ షమీ తక్కువ ధర పలుకుతాడని ఇటీవల సంజయ్ మంజ్రేకర్ జోస్యం చెప్పాడు. గాయంతో ఏడాది పాటు జట్టుకు దూరమైన షమీని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి కనబర్చినా..ఎక్కువ ధర పెట్టకపోవచ్చన్నాడు. ఒకవేళ భారీ ధరతో కొనుగోలు చేస్తే తీవ్రంగా నష్టపోతారని తెలిపాడు. సీజన్ మధ్యలోనే షమీ దూరమైతే సదరు ఫ్రాంచైజీకి కష్టాలు తప్పవన్నాడు. సౌదీ అరేబియాలోని జడ్డా వేదికగా ఆది, సోమ(నవంబర్ 24, 25) తేదీల్లో ఐపీఎల్ 2025 మెగా వేలం జరగనుంది. ఈ సారి మెగా వేలంలో 10 ఫ్రాంచైజీల్లోని 204 స్థానాల కోసం 574 మంది పోటీ పడుతున్నారు. ఇందులో 366 మంది భారత ఆటగాళ్లు ఉండగా.. 208 మంది ఓవర్‌సీస్ ప్లేయర్లు ఉన్నారు. మరో ముగ్గురు అసోసియేట్ నేషన్స్‌కు చెందిన ఆటగాళ్లు ఉన్నారు. భారత్‌కు చెందిన 318 మంది అనామక ఆటగాళ్లు ఈ జాబితాలో చోటు దక్కించుకోగా.. 12 మంది అన్‌క్యాప్‌డ్ ఓవర్‌సీస్ ప్లేయర్లు ఉన్నారు. 70 ఓవర్‌సీస్ స్లాట్స్ అందుబాటులో ఉన్నాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ మెగా వేలం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కానుంది. గత సీజన్ వరకు గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించిన షమీని ఆ జట్టు వేలంలోకి వదిలేసింది. ఈ మెగా వేలం నేపథ్యంలోనే అధికారిక బ్రాడ్ కాస్టర్ స్టార్స్ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడుతూ.. మంజ్రేకర్ షమీ తక్కువ ధర పలుకుతాడని అంచనా వేసాడు. 'షమీని కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి కనబరుస్తాయి. కానీ అతని గాయం చరిత్ర, కోలుకోవడానికి తీసుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకోనున్నాయి. ఒకవేళ ఏదైనా ఫ్రాంచైజీ భారీ ధర పెట్టి కొనుగోలు చేసిన తర్వాత సగం సీజన్‌లో అందుబాటులో లేకుండా పోతే.. జట్టు ఆప్షన్స్ తగ్గుతాయి. ఈ విషయమే అతని ధరను తగ్గించవచ్చు.'అని మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలకు చిర్రెత్తుకుపోయిన షమీ.. సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించాడు.'బాబాకీ జై.. నీ అతి తెలివిని కాస్త దాచుకో సంజయ్. ఎవరికైనా జాతకం కావాలంటే సంజయ్ మంజ్రేకర్‌ను కలవండి'అని షమీ రాసుకొచ్చాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న షమీ.. రంజీట్రోఫీలో బెంగాల్ తరపున బరిలోకి దిగి సత్తా చాటాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడేందుకు సమాయాత్తమవుతున్నాడు.




# కెప్టెన్సీకి బ్యాటర్ల కంటే బౌలర్లే ఉత్తమం

సారథ్య బాధ్యతలు బ్యాటర్ల కంటే బౌలర్లకు అప్పగించడమే ఉత్తమమని టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా అన్నాడు. బ్యాటర్ల కంటే బౌలర్లే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారని చెప్పాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలోని తొలి మ్యాచ్‌కు రోహిత్ శర్మ దూరంగా ఉన్నాడు. రెండో సారి తండ్రైన రోహిత్ శర్మ కుటుంబంతో గడిపేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడు. మరికొద్ది గంటల్లో పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఐదు మ్యాచ్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి తెరలేవనుంది. రోహిత్ శర్మ గైర్హాజరీలో టీమిండియాను జస్‌ప్రీత్ బుమ్రా నడిపించనున్నాడు.

**కెప్టెన్సీ నాకు గౌరవం :** ఈ క్రమంలోనే గురువారం నిర్వహించిన ప్రీ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కెప్టెన్సీ హెూదాలో బుమ్రా పాల్గొన్నాడు. టీమ్ ప్రిపరేషన్స్‌తో పాటు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టడంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. సారథ్య బాధ్యతలు స్వీకరించడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. 'కెప్టెన్సీ బాధ్యతలను నేను గౌరవంగా భావిస్తాను. సారథిగా నాకంటూ ప్రత్యేకమైన శైలి ఉంది. కెప్టెన్సీ విషయంలో కోహ్లీ, రోహిత్‌లు వేరు. ఇద్దరి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. కెప్టెన్సీని ఒక పదవిలా కాకుండా బాధ్యతగా భావిస్తాను. కెప్టెన్సీ గురించి రోహిత్ శర్మతో మాట్లాడాను. కానీ ఇక్కడికి వచ్చాకే నేను సారథ్యం వహించడంపై స్పష్టత వచ్చింది.

**పేసర్లు వ్యూహాత్మకంగా బెటర్ :** పేసర్లు కెప్టెన్‌గా ఉండాలని నేను చాలా రోజులుగా చెబుతున్నాను. బ్యాటర్ల కంటే పేసర్లే వ్యూహాత్మకంగా మెరుగు. మైదానంలో వారి వ్యూహాలు చాలా భిన్నంగా ఉంటాయి. ప్యాట్ కమిన్స్ కెప్టెన్‌గా రాణిస్తున్నాడు. గతంలో కపిల్ దేవ్‌తో పాటు చాలా మంది పేసర్లు సారథులుగా వ్యవహరించి సక్సెస్ అయ్యారు. టీమిండియాలో ఈ కొత్త సంప్రదాయానికి ఇది ఆరంభం అనుకుంటున్నాను.



## నితీశ్ కుమార్ రెడ్డి తప్పక జట్టులో ఉంటాడు

వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరాలనే లక్ష్యంతో టీమిండియా మరో టెస్టు సమరానికి సిద్ధమైంది. నవంబర్ 22 నుంచి కంగారూల గడ్డపై ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ 4-0తో గెలిస్తేనే ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ టైటిల్ పోరుకు అర్హత సాధిస్తుంది. శుక్రవారం నుంచి పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. అయితే పెర్త్ టెస్టుకు భారత తుది జట్టు ఎలా ఉంటుందనే ఆసక్తి అందరిలోనూ పెరిగింది. వ్యక్తిగత కారణాలతో కెప్టెన్ రోహిత్ శర్మ దూరమవ్వడం, శుభ్‌మన్ గిల్ బొటనవేలు విరగడంతో.. యశస్వీ జైస్వాల్‌తో ఓపెనర్‌గా ఎవరు వస్తారని, వన్‌డౌన్‌లో ఎవరు బరిలోకి దిగుతారనే ఉత్కంఠ మొదలైంది.

అలాగే వాషింగ్టన్ సుందర్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాలలో స్పిన్ ఆల్‌రౌండర్‌గా ఎవరికి ఛాన్స్ దక్కనుందనే ప్రశ్న వెంటాడుతోంది. అయితే వీటిల్లో కొన్ని ప్రశ్నలకు టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సమాధానమిస్తూ.. పేస్ ఆల్‌రౌండర్‌గా తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి తప్పక జట్టులో ఉంటాడని సంకేతాలు ఇచ్చాడు. అతను జట్టుకు సమతుల్యం తీసుకువస్తాడని పేర్కొన్నాడు. సిరీస్‌లో అతని అందరి దృష్టిని ఆకర్షిస్తాడని తెలిపాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తాచాటుతాడని విశ్వాసం వ్యక్తం చుశాడు.

# గంభీర్ ప్రశాంతంగా ఉండాలి : రవి శాస్త్రి



గంభీర్ ప్రశాంతంగా ఉండాలి.. రవి శాస్త్రి

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశాంతంగా ఉండాలని మాజీ కోచ్ రవి శాస్త్రి సూచించాడు. అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం తగ్గించుకోవాలని సలహా ఇచ్చాడు. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గౌతమ్ గంభీర్ ఇజ్జత్‌కు సవాల్‌గా మారింది. అతను హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా చరిత్రలో ఎరుగని ఘోర పరాజయాలు చవిచూసింది. సుదీర్ఘ కాలం తర్వాత శ్రీలంక గడ్డపై వన్డే సిరీస్ కోల్పోయిన టీమిండియా.. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే తొలిసారి సొంతగడ్డపై క్లీన్ స్వీప్‌కు గురైంది.

**గంభీర్ సామర్థ్యానికి పరీక్ష :** మూడు టెస్ట్‌ల సిరీస్‌లో న్యూజిలాండ్ 3-0తో టీమిండియాను వైట్ వాష్ చేసింది. ఈ ఘోర పరాజయం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై ఒత్తిడిని పెంచింది. మరోవైపు బీసీసీఐ కూడా ఈ ఘోర ఓటమిపై గంభీర్‌తో పాటు కెప్టెన్ రోహిత్ శర్మపై కన్నెర్ర చేయడంతో పాటు వివరణ కోరినట్లు కూడా వార్తలు వచ్చాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేయకపోతే కఠిన నిర్ణయం తీసుకుంటామని కూడా హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోచ్‌గా గంభీర్ సామర్థ్యానికి పరీక్షగా మారింది.

**స్పాట్ డిసిషన్స్ వద్దు :** పెర్త్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన రవి శాస్త్రి.. గౌతమ్ గంభీర్‌కు కొన్ని సలహాలు ఇచ్చాడు. ఆటగాళ్లతో ఎలా వ్యవహరించాలి, వారి స్వభావాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా నింపాలి? అనే విషయాలను వివరించాడు. అంతేకాకుండా ఇతరుల మాటలు విని అప్పటికప్పుడూ నిర్ణయాలు తీసుకోవడం మానేయాలన్నాడు.

**ప్రశాంతంగా ఉండాలి :** 'కోచ్ అనేవాడు ఎప్పుడూ ప్రశాంతంగా ఉండాలనేది నా ఆలోచన. ఇతరుల మాటలు ఏదో విధంగా ప్రభావితం చేస్తాయి. ఏ మాత్రం ఆలోచించకుండా అప్పటికప్పుడూ నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ముందుగా ఆటగాళ్లను అర్థం చేసుకోవాలి. ఓ ప్లేయర్ ను ఏ విధంగా దగ్గర తీసుకుని ప్రోత్సాహిస్తే, ఏం చేస్తే మెరుగ్గా రాణిస్తాడనేది కోచ్‌గా గ్రహించాలి.

ఓ ఆటగాడు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, విదేశీ పిచ్‌లపై, భారత్‌తో సహా ఇతర భిన్న పరిస్థితుల్లోనూ ఎలా ఆడుతున్నాడు? సవాళ్లను ఎలా అధిగమిస్తున్నాడు అనేది నిశితంగా పరిశీలించి ఓ అంచనాకు రావాలి.'అని శాస్త్రి పేర్కొన్నాడు.

## 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తా..

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి అన్నివిధాల సిద్ధమయ్యామని టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా అన్నాడు. ఈ సిరీస్ నేపథ్యంలో చాలా ముందుగా వచ్చి ఇక్కడి పరిస్థితులను అలవాటు చేసుకున్నామని చెప్పాడు. శుక్రవారం నుంచి పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. వ్యక్తిగత పనులతో తొలి టెస్ట్‌కు రోహిత్ శర్మ దూరంగా ఉండటంతో వైస్ కెప్టెన్ అయిన జస్‌ప్రీత్ బుమ్రా జట్టును నడిపించనున్నాడు. తొలి టెస్ట్ నేపథ్యంలో బుమ్రా కెప్టెన్ హెూదాలో గురువారం మీడియాతో మాట్లాడాడు. మీడియా ప్రతినిథులు అడిగిన ప్రశ్నలకు చాలా వివరంగా సమాధానమిచ్చాడు. అయితే ఈ క్రమంలో ఓ రిపోర్టర్ బుమ్రాను మీడియమ్ పేస్ ఆల్‌రౌండర్ అని సంబోధించాడు. దాంతో బుమ్రా వెంటనే.. తాను గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తానని చెబుతూ నవ్వులు పూయించాడు. 'ఓ మీడియమ్ పేస్ ఆల్‌రౌండర్‌గా భారత జట్టుకు సారథ్యం వహించడం ఎలా ఉంది?' అని సదరు రిపోర్టర్ అడిగాడు. వెంటనే బుమ్రా..'యార్.. నేను గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయగలను. కనీసం నువ్వు ఫాస్ట్ బౌలర్ కెప్టెన్ అని పిలువు'అని బదులిచ్చాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. 'పేసర్లకు కెప్టెన్సీ ఇవ్వడాన్ని నేను ఎప్పుడూ సమర్థిస్తాను.


# మేనల్లుడికి మామ గిఫ్ట్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దగ్గర నుంచి స్పెషల్ గిఫ్ట్ అందుకున్నారు సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్. ఇటీవల తనను కలిసిన సాయిదుర్గ తేజ్ కు సావర తెగలు చేసిన పెయింటింగ్ ను అందించారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా తీసుకున్న ఫొటోను సోషల్ మీడియా ద్వారా సాయిదుర్గ తేజ్ షేర్ చేశారు. సాయిదుర్గ తేజ్ స్పందిస్తూ - మామయ్య పవన్ కల్యాణ్ దగ్గర నుంచి అందుకునే బ్లెస్సింగ్స్ తో పాటు ఆయన ఇచ్చే ప్రతి గిఫ్ట్ ఎంతో ప్రత్యేకమైనది. ఇప్పుడు నేను అందుకున్న ఆర్ట్ వర్క్ సావర ట్రైబ్ ఆర్టిస్ట్స్ తయారు చేసింది. ఏపీ లేపాక్షి షోరూం నుంచి ఈ పెయింటింగ్స్ తీసుకొచ్చారు. ఏపీ లోని ఉత్తరాంధ్ర ఏజెన్సీకి చెందిన ఈ సావర ట్రైబ్ నేచురల్ కలర్స్ తో ఈ పెయింటింగ్స్ గీస్తారు. శతాబ్దాల చరిత్ర ఉన్న సావర తెగల వారి కళ అంతరించిపోతోంది. వీరి ఉనికిని కాపాడాలంటే మనమంతా సావర తెగలు తయారుచేసిన పెయింటింగ్స్, ఇతర అలంకరణ వస్తువులు కొనుగోలు చేసి ప్రోత్సహించాలి. పవన్ కల్యాణ్ ఎవరికైనా బహుమతిగా కొండపల్లి, ఏటి కొప్పాక బొమ్మలతో పాటు సావర తెగల పెయింటింగ్స్ ఇస్తారు అని పేర్కొన్నారు.



## రామ్ పోతినేని- మైత్రీ మూవీ మేకర్స్ కాంబో షురూ

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఉదయం పూజా కార్యక్రమాలతో లాంఛ నంగా ప్రారంభమైంది. ఈ చిత్రానికి మహేష్‌బాబు పి. దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మీద చిత్రీకరిం చిన ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు గోపీచంద్ మలినేని కెమెరా స్విచ్ఛాన్ చేయగా, దర్శకుడు హను రాఘవపూడి క్లాప్ ఇచ్చారు. తొలి సన్నివేశానికి దర్శకుడు వెంకీ కుడుముల గౌరవ దర్శకత్వం వహించారు. చిత్ర దర్శకుడు మహేష్ బాబుకు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలితో పాటు ఆ సంస్థ సీఈవో చెర్రీ, దర్శకులు గోపీచంద్ మలినేని, హను రాఘవపూడి, వెంకీ కుడుముల, శివ నిర్వాణ, పవన్ సాధినేని స్క్రిప్ట్ అందజేశారు.



## పియదర్శి ఇంట్రెస్టింగ్ స్టోరీల్లో లీడ్ రోల్స్ చేస్తున్నాడు

మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహించిన సినిమా 'సారంగపాణి జాతకం'. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. డిసెంబర్ 20న సినిమా విడుదల చేయనున్నారు. సెన్సేషనల్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతుల మీదుగా టీజర్ విడుదల చేశారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ... "నా బ్రదర్ దర్శి (ప్రియదర్శి)తో నా కెరీర్ స్టార్ట్ చేశా. ఇంట్రెస్టింగ్ కథల్లో లీడ్ రోల్స్ చేస్తూ మనకు మంచి సినిమాలు అందిస్తున్నాడు. అతను హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'సారంగపాణి జాతకం' టీజర్ ఇప్పుడే చూశాను. అందులో... దర్శి పాత్రకు జాతకాల మీద నమ్మకం ఉంటుంది. జాతకాలు ఎంత నిజం అనేది నాకు తెలియదు. 'పెళ్లి చూపులు' చేసినప్పుడు మేం ఈ స్థాయికి వస్తాం అని ఊహించలేదు. డెస్టినీ మమ్మల్ని ఇక్కడికి తీసుకు వచ్చింది. దర్శి జర్నీ చూడటం నాకు ఎంతో హ్యాపీగా ఉంది. 'సారంగపాణి జాతకం' సినిమాకు మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహించారు. ఆయన 'అష్టా చమ్మా' సినిమా చూసి నేను ఎంత నవ్వుకున్నానో చెప్పలేను. అప్పట్లో అది చాలా డిఫరెంట్ కంటెంట్. ఆ మూవీని చాలా ఎంజాయ్ చేశా. అలాగే, శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ ఎప్పటి నుంచో సినిమాలు చేస్తున్నారు. ఎన్నో మంచి సినిమాలు చేశారు. 'సారంగపాణి జాతకం' పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. మోహనకృష్ణ ఇంద్రగంటికి, శివలెంక కృష్ణ ప్రసాద్ కి ఆల్ ది బెస్ట్" అని చెప్పారు.




## 'ఉద్వేగం' మారిందా?

కళా సృష్టి ఇంటర్నేషనల్, మణిదీప్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై జి. శంకర్, ఎల్. మధు నిర్మించిన చిత్రం ఉద్వేగం. ఈ కోర్టు డ్రామాకు మహిపాల్ రెడ్డి దర్శకత్వం వహించారు. త్రిగున్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రంలో దీప్సిక కథానాయికగా నటించగా శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివకృష్ణ, అంజలి తదితరులు కీలకపాత్రలు పోషించారు. అజయ్ సినిమాటోగ్రాఫర్ గా పని చేసిన ఈ చిత్రానికి కార్తీక్ కొడగండ్ల సంగీతాన్ని అందించారు. 2021లో వచ్చిన పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ తర్వాత కోర్టు నేపథ్యంలో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. అలాగే త్రిగున్ కి ఇది 25వ సినిమా కావడం మరో విశేషం. ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన 'ఉద్వేగం'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా కోర్టు డ్రామాలను ఇష్టపడే వారు, ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా ఒక వారం ఆలస్యంగా థియేటర్లలో అడుగు పెట్టనుంది. నవంబర్ 22న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని, సాంకేతిక కారణాల వల్ల నవంబర్ 29న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు తాజాగా ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాతలు శంకర్, మధు మాట్లాడుతూ.. "మా ఉద్వేగం సినిమా నవంబర్ 22న రావాల్సి ఉంది. కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఒక వారం ఆలస్యంగా విడుదల చేస్తున్నాం. నవంబర్ 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కాబోతుంది. తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక థియేటర్లలో విడుదల చేయబోతున్నాం. అలాగే కర్ణాటకతో పాటు, రెస్టాఫ్ ఇండియా, ఓవర్సీస్ లోనూ భారీగా విడుదల చేయనున్నాం. ఈ వారం రోజులు ప్రమోషన్స్ లోనూ దూకుడు ప్రదర్శించబోతున్నాం.



# 'పుష్ప-2' కిస్సిక్ సాంగ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న ఇండియన్ బిగ్గెస్ట్ ఫిలిం 'పుష్ప-2' ది రూల్.. చిత్రం ఇప్పుడు ఇండియాలో హాట్‌టాపిక్.. సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇండియాస్ ఫేమస్ ప్రొడ్యూసర్స్ నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రం గురించి ఏ చిన్న అప్‌డేట్ అయినా ప్రేక్షకుల్లో, ఐకాన్‌స్టార్ అభిమానుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతుంది. ఇటీవల బీహార్‌లోని పాట్నాలో జరిగిన బిగ్గెస్ట్ ట్రైలర్ ఈవెంట్ ఎంతటి సంచలనం సృష్టించిందో అందరికి తెలిసిందే. కనివిని ఎరుగుని జనసంద్రంతో.. ఉప్పొంగిన జనవాహిని సమక్షంలో.. దాదాపు మూడు లక్షల వరకు హాజరైన అభిమానుల సమక్షలంలో ఇండి యన్ బిగ్గెస్ట్ ఫిలిం 'పుష్ప-2' దిరూల్ ట్రైలర్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఈవెంట్,బిగ్గెస్ట్ మాసివ్ ట్రైలర్ గురించి ఇండియా మొత్తం మాట్లాడుకుంటున్నారు. ట్రైలర్ తరువాత సినిమాపై క్రేజ్.. అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పుష్పరాజ్‌గా అల్లు అర్జున్ నట విశ్వరూపం డిసెంబరు 5న ప్రపంచమంతా చూడబోతుంది. బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్... కల్ట్ మాస్ మేకింగ్ గురించి మాట్లాడుకోబోతున్నారు. ఇక ఈ చిత్రంలో అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రత్యేక పాట అప్‌డేట్ వచ్చే సింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలపై చిత్రీకరించిన ఈ పాటను ఈ నెల 24న చెన్నయ్‌లో జరగనున్న గ్రాండ్ ఈవెంట్‌లో ఈ కిస్సిక్ సాంగ్‌ను ఏడు గంటల రెండు నిమిషాలకు విడుదల చెయ్యబోతున్నారు.



యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి లవ్ అండ్ యాక్షన్ డ్రామా 'తండేల్' మ్యూజికల్ ప్రమోషన్లు ప్రారంభమయ్యాయి, మేకర్స్ ఫస్ట్ సింగిల్-బుజ్జి తల్లి లిరికల్ వీడియోను విడుదల చేశారు. హార్ట్ ఫుల్ లవ్ స్టోరీస్ ని తీయడంలో మాస్టర్ అయిన చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ మూవీలోని ఈ సాంగ్ లీడ్ పెయిర్ ఎమోషనల్ జర్నీని అందంగా ప్రజెంట్ చేసింది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ ట్రాక్ మ్యాజికల్‌గా వుంది. ప్లజెంట్ మెలోడీలను క్రియేట్ చేయడంలో మాస్టర్ అయిన దేవిశ్రీప్రసాద్ మెస్మరైజింగ్ ట్యూన్‌ని కంపోజ్ చేశారు. ఇది లిజనర్స్ మనసులో నిలిచిపోయేలా వుంది. హీరో తన బాధలో ఉన్న ప్రియురాలిని ఓదార్చడానికి ప్రయత్నిస్తున్నప్పుడు కథలో కీలకమైన సమయంలో ఈ సాంగ్ వస్తుంది.




## 'జీబ్రా' లాంటి గొప్ప కథతో రావడం నా అదృష్టం

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. జీబ్రా నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సత్య దేవ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



**జీబ్రా టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి ?**

జీబ్రా..బ్లాక్ అండ్ వైట్ కి మెటాఫర్. బ్లాక్ మనీ, వైట్ మనీ చుట్టూ జరిగే కథ ఇది. అలాగే చివరివరకూ ఎవరు మంచి ఎవరు చెడు అనేది తెలీదు. ప్రతిఒక్కరిలో గ్రే వుం టుంది. అందుకే టైటిల్ ఫాంట్ కి గ్రే పెట్టి, సినిమాకి జీబ్రా అనే టైటిల్ పెట్టారు. నాకు స్క్రిప్ట్ పంపి నప్పుడే అదే టైటిల్‌తో వచ్చింది. అలాగే నాలుగు భాషల్లో రిలీజ్ అవు తున్న సినిమా ఇది. అన్ని రకాలుగా జీబ్రా టైటిల్ యాప్ట్.

**డాలీ ధనంజయతో వర్కింగ్ ఎక్స్ పీరియన్స్ ?**


ఈ జర్నీలో చాలా క్లోజ్ అయ్యాం. పుష్పలో జాలీ రెడ్డి పాత్ర తనకి మంచి పేరు తీసుకొచ్చింది. ఇందులో గ్యాంగ్ స్టర్ పాత్రలో చాలా మంచి శ్వాగ్ వుంటుంది. కంప్లీట్ డిఫరెంట్‌గా చేశాడు. ఈ సినిమాతో మన తెలుగు ప్రేక్షకులు ఇంకా దగ్గరౌతాడు. సినిమా కన్నడలో కూడా రిలీజ్ అవుతుంది, అక్కడ తనకి మంచి ఫ్యా న్ బేస్ వుంది. అక్కడ కూడా సినిమా బాగా ఆడుతుంది. సునీల్, సత్యరాజ్, సత్య, ప్రియా భవానీ శంకర్ ఇలా పాత్రలన్నీ రెండు వరల్డ్ నుంచి ఎలా కలుస్తాయనేది చాలా ఆసక్తికరంగా వుంది.

చిరంజీవి సినిమా చూశారా ?

అన్నయ్య(చిరంజీవి) జపాన్ వెళ్లారు. రాగానే తప్పకుండా చూస్తారు. అన్నయ్య స్ఫూర్తితో పరిశ్రమలోకి వచ్చాను. ఆయన గుడ్ బుక్స్‌లో నేను వుండటం అదృష్టంగా భావిస్తున్నాను.

## ప్రేక్షకులందరినీ రంజింపజేసే 'కెసిఆర్'

రాకింగ్ రాకేష్ కథానాయకుడిగా నటిస్తున్న మూవీ 'కేశవ చంద్ర రమావత్' (కెసిఆర్). గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీకి గరుడవేగ అంజి దర్శకత్వం వహించారు. అన్నన్య కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'కేశవ చంద్ర రమావత్' ఈనెల 22న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో రాకింగ్ రాకేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



జబర్దస్త్ లో అందరిని నవ్వించే మీరు మీ తొలి సినిమాకి ఇలాంటి సీరియస్ సబ్జెక్టు ఎంచుకోవడానికి కారణం?

ఒక కమెడియన్ ఏ పాత్రనైనా చేయగలడు. ఇంతకుముందు బ్రహ్మానందం లాంటి నటులు బాబాయ్ హోటల్ సినిమాతో అది నిరూపించారు. అప్పట్లో చలంగారు లంబాడోళ్ళ రామదాసు అనే సినిమా చేశారు. కమెడియన్స్ ఎలాంటి క్యారెక్టర్ చేసిన ఆడియన్స్ యాక్సెప్ట్ చేయగలరు. అలా ఈ సినిమాని చేయడం జరిగింది. ఈ కథే నన్ను యాక్ట్ చేసేలా చేసింది.

ఈ సినిమాకి బిగినింగ్ లోనే 'కెసిఆర్' అనే టైటిల్ అనుకున్నారా?

ఈ కథ రాసుకున్నప్పుడే 'మేరా నామ్ కెసిఆర్' అని పెట్టుకున్నాను. ఈ కథలో హీరో పేరు కేశవ చంద్ర రమావత్. దాన్ని కట్ చేస్తే కేసీఆర్ అవుతుంది. అయితే ఈ పేరుని వాడడం సులువు కాదు. అది కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇనిషియల్. కచ్చితంగా నో అబ్జెక్షన్ లెటర్ కావాలి. అందుకే నా కథని పార్టీలో సబ్మిట్ చేసి ఈ టైటిల్ తీసుకురావడం జరిగింది.

ఇది ప్రత్యేకంగా ఒక పార్టీని, ఒక వ్యక్తిని ఉద్దేశించి తీసిన సినిమానా?

అలాంటి ఉద్దేశం ఉంటే పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఈ సినిమా రావాల్సింది కదా. ఈ సినిమా కోసం ఎన్ని కష్టాలు పడ్డానో మీకు తెలుసు. ఒకవేళ నాకు పార్టీ అండ ఉంటే ఇన్ని ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు కదా. పార్టీలకు అతీతంగా చేసిన సినిమా ఇది.

## 'దేవకీ నందన వాసుదేవ' పక్కా కమర్షియల్ ఎంటర్ టైనర్

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకీ నందన వాసుదేవ'తో అలరించ డానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి అర్జున్ జం ధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నారు. నల్లపనేనియామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. నవంబర్ 22 ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో అశోక్ గల్లా విలేకరుల సమావే శంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**నిన్న మహేష్ బాబుని కలిశారు కదా.. ఆ విశేషాలు చెప్పండి ?**

లైవ్ సెషన్ చేసాం. ఆయన సినిమా చూస్తు న్నారు. ఆయన రెస్పాన్స్ కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నాము.

**ఈ ప్రాజెక్ట్ ఫస్ట్ ప్రశాంత్ వర్మ కథతో వచ్చారా? లేదా డైరెక్షన్‌తో వచ్చారా ?**

ప్రశాంత్ ఫస్ట్ నుంచి కథతోనే వచ్చారు. నా దగ్గర కథ, టీం వుంది వింటావా? అని అడి గారు. కథ విన్నాక అద్భుతంగా అనిపించింది. డైరెక్టర్ అర్జున్ , నిర్మాత బాల, ప్రశాంత్ జర్నీ ముందు నుంచే వుంది.

**ఇది విజయనగరం బ్యాక్ డ్రాప్ లో జరిగే కథ కదా.. ఈ స్లాంగ్ విషయంలో ఎలాంటి కేర్ తీసుకున్నారు ?**

కమర్షియల్ సినిమా కదా మరీ హెవీ స్లాంగ్ వద్దని డైరెక్టర్ అర్జున్ చాలా కేర్ తీసుకున్నారు. చాలా గైడెన్స్ ఇచ్చారు. సాయి మాధవ్ బుర్రా రాసిన విధానం కూడా చెప్పడానికి అంత కష్టంగా ఏమీ వుండదు. మనం చెప్పేలానే రాస్తారు. అది ఆయన క్రెడిట్. చాలా అద్భుతమైన మాటలు రాశారు.

## పాలకొల్లులో 'భైరవం' సాంగ్ షూట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ పాలకొల్లులో సాంగ్ షూటింగ్ మొదలుపెట్టారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, హీరోయిన్ అదితి శంకర్ పై క్యూట్ లవ్ సాంగ్ ని చిత్రీకరిస్తున్నారు.బవిజయ్ పోలాకి మాస్టర్ ఈ సాంగ్ కి కొరియోగ్రఫీ చేస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల చార్ట్ బస్టర్ ట్యూన్ ని కంపోజ్ చేశారు. మేకర్స్ షేర్ చేసి స్టిల్స్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లుంగీ, షేడ్స్ తో రగ్గడ్ అండ్ మ్యాసీ అవతార్ లో, హీరోయిన్ అదితి శంకర్ పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదల లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ మూవీలో అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్ గా నటిస్తున్నారు.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.